# సినాదం

నిఖార్సైన జర్నలిజం

సంపుటి : 13 సంచిక : 135 పేజీలు : 8 వెల : 1/- బుధవారం 4 ఫిబ్రవరి 2026


## రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### వారికి మళ్లీ ప్రభుత్వ ఉద్యోగాలు




**అమరావతి (ప్రతినిధి) :**

రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసున్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లను తిగిరి విధుల్లోకి తీసుకుంటోంది. ఈ మేరకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఏపీలో మొత్తం 730 మంది హెల్త్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోనున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు సైతం వీరిని (హెల్త్ అసిస్టెంట్లు) తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. దీంతో త్వరలోనే వీరు విధుల్లోకి చేరనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 730 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల పునర్ నియామకానికి అనుమతి

మిగతా 2వ పేజీలో

### ● ఆర్టీసీ నుంచి బిగ్ అప్డేట్..

## ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలకు గుడ్‌న్యూస్..

# ఇకపై రద్దీ ఉండదు..

**అమరావతి :**

**రాష్ట్రంలోని బస్సు ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ శుభవార్త అందించింది. త్వరలో ఏకంగా 2,500 కొత్త బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. మహిళల ఉచిత బస్సు పథకం మెరుగ్గా అమలు చేసేందుకు ఈ బస్సులు ఉపయోగపడనున్నాయి. ప్రస్తుతం ఉన్న బస్సుల్లో రద్దీ కారణంగా మహిళలకు సీట్లు ఉండటం లేదు.**




ఏపీలోని ప్రయాణికులకు ఆర్టీసీ గుడ్‌న్యూస్ తెలిపింది. త్వరలో ఏపీఎస్ఆర్టీసీ భారీ సంఖ్యలో కొత్త ఆర్టీసీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. త్వరలో ఏకంగా 2500 కొత్త బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఈ విషయాన్ని ఆర్టీసీ ఇంచార్జ్ ఎండీ ఎంటీ కృష్ణబాబు తెలిపారు. సోమవారం ఆర్టీసీ హౌస్‌లో ఎండీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆర్టీసీ సేవలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్సులపై కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీని వల్ల బస్సుల్లో ప్రయాణికుల రద్దీ తగ్గనుండగా.. ఎక్కువమంది ప్రయాణించే సౌకర్యం కలగనుంది. అలాగే మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సౌకర్యవంతంగా పొందేందుకు ఈ కొత్త బస్సులు సహకరించనున్నాయి.

### కొత్తగా ఎన్ని బస్సులంటే..?

ఏపీలో త్వరలోనే 2,500 కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ ఇంచార్జ్ ఎండీ ఎంటీ కృష్ణబాబు ప్రకటించారు. పీఎం ఈ-బస్ పథకంలో భాగంగా త్వరలో ఏపీకి 1050 ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వీటితో పాటు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 1450 ఎలక్ట్రిక్, సీఎన్‌జీ బస్సులను కొత్తగా తీసుకురానుంది. ఇవన్నీ కలిపితే మొత్తం 2,500 బస్సులు కానున్నాయి. వీటి రాకతో ఏపీఎస్ఆర్టీసీలో బస్సుల సామర్థ్యం మరింత పెరగనుండగా.. ప్రయాణికులకు కూడా ప్రయోజనం కలగనుంది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల బస్సుల్లో మహిళల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల సీట్లు ఖాళీగా ఉండటం లేదు. దీంతో మహిళల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయి. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల మిగతా ప్రయాణికులకు సీట్లు ఉండటం లేదు. ఈ కొత్త బస్సుల రాకతో ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగించుకునే మహిళలతో పాటు మిగతవారికి కూడా లాభం జరగనుంది.

### ఈ ఏడాదే కొత్త బస్సులు

ఈ ఏడాది చివరికల్లా కేంద్రం అందించే ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. అలాగే ప్రభుత్వం కొనుగోలు చేసే కొత్త బస్సులు కూడా ఈ ఏడాదే ప్రవేశపెట్టనున్నారు. దీంతో ఈ ఏడాది ఆర్టీసీ చరిత్రలో కొత్త ఆధ్యాయం మొదులుకానుందని తెలుస్తోంది. ఇప్పటికే చాలా బస్సులు కాలం చెల్లిపోవడం వల్ల నిర్వహణ కష్టమవుతుంది. ప్రయాణం మధ్యలో ఆగిపోవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. దీంతో కాలం చెల్లిన బస్సులను తొలగించి కొత్త వాటిని తీసుకురానున్నారు. కాగా ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా తిరుమలరావు స్థానంలో కృష్ణబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలకు సౌక్యవంతమైన ప్రయాణం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# అన్నీ నేనే మాట్లాడాలా..? మరి మీరెందుకు..

## జనసేన నేతలపై పవన్ కళ్యాణ్ సీరియస్

**అమరావతి :**



పదవుల్లో ఉన్నవారు పెదవి విప్పరా..? నాయకుడిపైనా, పార్టీపైనా తప్పుడు ప్రచారం చేస్తుంటే మౌనంగా ఉంటారా..? బాధ్యత ఉండక్కర్లేదా అంటూ పార్టీ నేతలపై ఫైర్ అయ్యారు జనసేన అధినేత పవన్‌కల్యాణ్. అందరి జాతకాలు తెలుసు.. ఎవరు ఏం చేస్తున్నారో అన్నీ తెలుసని అన్నారు. అరవ శ్రీధర్ అంశం దగ్గర నుంచి జోగి రమేష్ ఇంటిపై దాడి వరకు అన్నింటిపైనా నేతలకు కీలక ఆదేశాలు ఇచ్చారు పవన్.

పార్టీ నేతలు, ఎమ్మెల్యేల తీరుపై జనసేన జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ పదవులు తీసుకున్న నేతలు.. పార్టీ కోసం ఏం చేస్తున్నారంటూ నిలదీశారు. పార్టీపైనా, తనపైనా అసత్య ఆరోపణలు జరుగుతుంటే నేతలు మౌనంగా ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రచారాలను ఎందుకు తిప్పికొట్టడం లేదని ప్రశ్నించారు. పార్టీ తరఫున గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు పవన్. పార్టీలో అందరి జాతకాలు నా దగ్గర ఉన్నాయి. ఎవరేం చేస్తున్నారనే పూర్తి సమాచారం కూడా తన దగ్గర ఉందన్నారు. ఎవరు ఎంత పని చేస్తున్నారు? ఎవరు బాధ్యతలు నిర్వర్తించట్లేదో తనకు స్పష్టంగా తెలుసన్నారు. ఇకపై నేతల తీరు మారాల్సిందే. లేదంటే ఉపేక్షించేది లేదని హెచ్చరిక జారీ చేశారు. పార్టీ అభివృద్ధి, ప్రజల నమ్మకం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని పవన్ చెప్పారన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. వైసీపీ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. అలాంటి వారి మాటలను తిప్పికొట్టాలంటూ పార్టీ నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు. దాడులు కాదు, అందుకు దారితీసిన పరిస్థితులపై మాట్లాడాలన్నారు. పార్టీలో క్రమశిక్షణ తప్పనిసరి అంటూ అల్టిమేటం జారీ చేశారు పవన్ కళ్యాణ్. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, పార్టీ లక్ష్యాల కోసం పనిచేసే వారికే జనసేనలో స్థానం ఉంటుందన్నారు. ఆరవ శ్రీధర్ వ్యవహారంపై విచారణకు పార్టీ కమిటీని నియమించింది. కమిటీ ముందు హాజరుకావాలని శ్రీధర్‌కు పార్టీ నుంచి ఆదేశాలు వెళ్లాయి. మరోవైపు.. 32 మందితో త్వరలోనే క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు మంత్రి నాదెండ్ల ప్రకటించారు. ्రాజ ని పునరుద్ధరణ చేసి నిరంతరం కార్యక్రమాలను పర్యవేక్షించడమే కాకుండా.. కూటమిలో కష్టపడి, త్యాగాలు చేసిన వారికి న్యాయం చేస్తామన్నారు.

# విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు..

## ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రత్యేక ఆకర్షణ.!

**ఫిబ్రవరి 18 నుంచి అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ**

- ప్రధాన ఆకర్షణగా ఐఎన్ఎస్ విక్రాంత్
- పాల్గొననున్న 60కి పైగా దేశాల నౌకాదళాలు
- రాష్ట్రపతి సమక్షంలో భారీ సముద్ర విన్యాసాలు



**విశాఖపట్నం**

భారత నౌకాదళ చరిత్రలో మరో కీలక ఘట్టానికి విశాఖపట్నం వేదిక కాబోతోంది. ఫిబ్రవరి 18 నుండి ప్రారంభం కానున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, 'మిలాన్ 2026' విన్యాసాలలో భారత స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉత్తర అరేబియా సముద్రంలో మోహరించి, శత్రుదేశం పాకిస్తాన్ నౌకాదళాన్ని డిఫెన్సివ్ మోడ్‌లోకి నెట్టడంలో ఈ యుద్ధనౌక కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఈ ఐఎఫ్ఆర్ కోసం అరేబియా సముద్రం నుండి బంగాళాఖాతంలోకి విక్రాంత్ ప్రవేశించనుంది. ఈ శక్తివంతమైన నౌకను దగ్గర నుండి చూసేందుకు మిత్రదేశాల నౌకాదళాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

ఐఎన్ఎస్ విక్రాంత్ కేవలం ఒక యుద్ధనౌక మాత్రమే కాదు, అది భారత నౌకాదళ సత్తాకు నిదర్శనం. 262.5 మీటర్ల పొడవు, 61.6 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌక సుమారు 45,000 టన్నుల బరువును మోయగలదు. ఇది గరిష్టంగా 28 నాట్ల వేగంతో ప్రయాణించడమే కాకుండా, సుమారు 1,600 మంది సిబ్బందికి వసతి కల్పిస్తుంది. దీనిపై మిగ్-29కె ఫైటర్ జెట్స్, కామోవ్ 31, , ఎంహెచ్ 60ఆర్ హెలికాప్టర్లతో సహా మొత్తం 30 విమానాలను ఉంచే అవకాశం ఉంది. ఈ నౌకకు 1971 [illegible] విమానవాహక నౌక 'విక్రాంత్' పేరునే పెట్టడం గమనార్హం. ఈ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భాగంగా ఈస్ట్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో 'మిలాన్' (వీ×ూాచీ) బహుళ పక్ష నౌకాదళ వ్యాయామం కూడా జరగనుంది. ఈ వేడుకకు సుమారు 135 దేశాలకు ఆహ్వానం పంపగా, ఇప్పటికే 60కి పైగా స్నేహపూర్వక దేశాలు పాల్గొనడానికి అంగీకరించాయి. గతంలో 2001లో ముంబైలో, 2016లో విశాఖలో నిర్వహించిన ఐఎఫ్ఆర్ వేడుకల కంటే ఇది మరింత భారీ స్థాయిలో జరగబోతోంది. సముద్ర భద్రతలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ప్రపంచ దేశాల మధ్య వృత్తిపరమైన బంధాలను బలపరుచుకోవడమే ఈ విన్యాసాల ప్రధాన ఉద్దేశ్యం. భారత రాష్ట్రపతి గారు సుప్రీం కమాండర్ హోదాలో ఈ భారీ నౌకాదళ ప్రదర్శనను సమీక్షించనున్నారు.




సినాదం
నిఖార్సైన జర్నలిజం

# 40వ వార్డులో జెడ్సీ పర్యటన..



**గాజువాక, విలేకరి**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 40వ వార్డులో మంగళవారం వెస్ట్ జోన్ కమీషనర్ కె హేమావతి పర్యటించారు. జెడ్సీగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ఆమె వార్డుల్లో పర్యటించడం విశేషం. ఈ పర్యటనలో ఆమె ప్రధాన రహదారిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడం గమనించి అసహనం వ్యక్తం చేసారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ శానిటరీ ఇనిస్పెక్టర్ల సూరప్ వైజర్ (ఎస్ ఎస్) వెంకటేశ్వర్లు, శానిటరీ ఇనిస్పెక్టర్లు రమేష్, రవికుమార్, సునీల్, వర్క్ ఇనిస్పెక్టర్ రమేష్ తదితరులతో పాటు సచివాలయ శానిటరీ, ఎమినిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# బల్లల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు..



**గోపాలపట్నం, విలేకరి**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 92వ వార్డు గోపాలపట్నం రజక కాలనీలో నరసింహా యువజన రజక సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బల్లల పండుగలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు కాలనీ వాసులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులతో పాటు స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గాజువాకలో లఘు చిత్రం ప్రారంభం

**గాజువాక, విలేకరి**

దేవి క్రియేషన్, వైజాగ్ బాయ్స్ ఫిలిం మేకర్స్ సమర్పించు డైరెక్టర్ మురళీకృష్ణ నిర్మించబోతున్న లఘు చిత్రానికి జీమ అధ్యక్ష, కార్యదర్శులు నూనెల పైడిరాజు, ఊకోటి నానిలు గాజువాకలో సోమవారం మధ్యాహ్నం క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకులు మురళి మాట్లాడుతూ ఈ లఘు చిత్రం హారర్ కు సంబంధించి ఉంటుందని హీరోగా ఆర్ చిన్ని, హీరోయిన్ గా అలేఖ్యలు నటించబోతున్నారని ఆయన తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల అమలులో భాగంగా వీరిని విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొద్ది రోజుల క్రితం సీఎం చంద్రబాబు వైద్యఆరోగ్యశాఖపై సమీక్ష చేసిన సమయంలో సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లను తిగిరి విధుల్లోకి తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**తెలుగు రాష్ట్రాల్లో 1200మంది హెల్త్ అసిస్టెంట్లు :**

ఈ మేరకు రాష్ట్రంలోని మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల అందర్ని మళ్లీ తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే మూడు నెలల క్రితం మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమించిన 1200మంది హెల్త్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశించింది. 2013లో హైకోర్టు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టివేసింది. దీంతో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీం కోర్టులో సవాలు చేశారు. వారి వాదనలు విన్న న్యాయస్థానం మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు భారీ ఊరటనిచ్చింది.

**సుప్రీం కోర్టు ఆదేశాలతో వారికి తిరిగి ఉద్యోగాలు :**

సుప్రీం కోర్టులో ఆదేశాలతో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు పోయిన ప్రభుత్వ ఉద్యోగాలు మళ్లీ వచ్చాయి. దీంతో వారి ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత హెల్త్ అసిస్టెంట్ పోస్టులను పర్మినెంట్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం సైతం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న 37 మంది హెల్త్ అసిస్టెంట్లు సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, నారా లోకేశ్ ఫ్లెక్సీలతో హెల్త్ అసిస్టెంట్లు డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుంటూ పాలాభిషేకం చేశారు.

# యువత సంకల్పంతో..వెలిగిన ఆధ్యాత్మిక దీపం

**ఆది పోలిబాబు, బుచ్చియ్యపేట(విలేకరి)**

నేటి యువత అంటే సరదాలు, పార్టీలు, సొంత జీవితమే ప్రపంచం అన్న భావన చాలామందిలో కనిపిస్తుంది. ఉద్యోగం రాగానే 'మన బతుకు మనదే' అనుకుంటూ సమాజాన్ని దూరంగా పెట్టే పరిస్థితి సాధారణమైపోయింది. కానీ... ఈ ధోరణికి పూర్తిగా విరుద్ధంగా నిలుస్తూ, వడ్డాది గ్రామ యువత ఒక నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టిస్తోంది. ఉద్యోగాలు చేస్తూనే, కుటుంబ బాధ్యతలు మోస్తూనే, తమ సమయాన్ని, శ్రమను, ఆలోచనలను గ్రామానికి అంకితం చేస్తూ యువ హృదయాలే ఆలయాల పునాదులుగా మారాయి. పెద్దలను వెంట తీసుకుని, దాతలను కలుపుకుని, ఒక్కో ఇటుకను భక్తితో మోస్తూ వడ్డాదిలో ఆధ్యాత్మిక పరిమళాన్ని వెదజల్లుతున్నారు.








ఒకేసారి గ్రామంలో ఐదు నుంచి ఆరు దేవాలయాల పునర్నిర్మాణం చేపట్టడం మాటలు కాదు... కార్యసాధన. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఆలయాల నిర్మాణం సాగుతుండటం యువత సంకల్పబలానికి ప్రతిబింబం. కొత్తూరులో రూ.1 కోటితో నిర్మితమవుతున్న శ్రీ పద్మనాభ సీతారామస్వామి ఆలయం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. యువకులు పెద్దలను సమన్వయం చేస్తూ, దాతల సహకారంతో ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. దాదాపుగా నిర్మాణం పూర్తికాగా, ఈ నెల 28న వేదమంత్రాల మధ్య ఆలయ ద్వారాలు తెరచుకోనున్నాయి. యాదవ వీధిలో శ్రీకృష్ణుడి ఆలయం కూడా యువత సంకల్పంతో రూపుదిద్దుకుంటోంది. రూ.50 లక్షల అంచనా వ్యయంతో సాగుతున్న ఈ నిర్మాణం ఇప్పటికే 80 శాతం పూర్తయ్యింది. రాబోయే మే-జూన్ నెలల్లో భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఈ ఆలయం వెలుగులు చూడనుంది. స్థానిక ఎస్సీ కాలనీలో రూ.40 లక్షలతో రామాలయ నిర్మాణం కూడా సమానత్వం, సమిష్టి కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. గిరిజాంబ గిరిలో కొలువైన శ్రీదేవి-భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శంఖు-చక్ర నామాలు ఎల్ఈడి వెలుగుల్లో మెరవబోతున్నాయి. యువకులు, వర్తక సంఘ సభ్యులు కలిసి రూ.6 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులు, ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే 153వ వార్షిక కళ్యాణ మహోత్సవాలకు ముందే పూర్తి కానున్నాయి. పెద్ద బజారు వీధిలోని ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణం కూడా భక్తి, సేవల సంగమంగా సాగుతోంది. పక్కనే ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, కోనేరును అభివృద్ధి చేయాలనే సంకల్పం కూడా రూపుదిద్దుకుంటోంది. ఓ రకంగా.. యువత హృదయాలతో నిర్మితమవుతున్న ఆలయాలు ఇవి.

వడ్డాదిలో ఈ రోజు కనిపిస్తున్న ఆధ్యాత్మిక వెలుగు, రేపటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈ పవిత్ర కార్యంలో భాగస్వాములైన యువకులను, పెద్దలను, దాతలను గ్రామస్తులు గర్వంగా అభినందిస్తున్నారు. యువత తలుచుకుంటే... గ్రామమే దేవాలయమవుతుందన్న మాటకు వడ్డాది సాక్ష్యం.

# ఆర్థిక క్రమశిక్షణ

ఇప్పటికే అమలులో ఉన్న నిర్మాణాత్మక సంస్కరణల కొనసాగింపు, మౌలిక సౌకర్యాల కల్పనను వేగవంతం చేయడం, తయారీ రంగాన్ని పటిష్ఠపరచడం, స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించడం దిశగా 2026--27 కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. ఆర్థిక లోటు 2025--26లో జీడీపీలో 4.4 శాతం కాగా, 2026--27లో 4.3 శాతంగా ప్రతిపాదించడం, కేంద్ర ప్రభుత్వ రుణంలోనూ 2025--26తో పోల్చినప్పుడు (జీడీపీలో 56.1 శాతం), 2026--27లో జీడీపీలో 55 శాతంగా ప్రతిపాదించడం ఆర్థిక క్రమశిక్షణలో భాగంగా పేర్కొనవచ్చు. ఆర్థిక క్రమశిక్షణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లయితే ప్రభుత్వానికి వడ్డీ చెల్లింపుల భారం తగ్గి ప్రాధా న్యతా రంగాలకు అధిక వనరులు సమకూరడంతోపాటు ద్రవ్యోల్బణంలో క్షీణత, స్థిర స్థూల ఆర్థిక వాతావరణం లాంటి ప్రయోజనాలు సిద్ధిస్తాయి. మరోవైపు సంక్షేమంపై వ్యయం తగ్గినట్లయితే వినియోగం, సమష్టి డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంది.

**కనెక్టివిటీ సానుకూలం**

ఆర్థిక వృద్ధి సాధనలో ప్రధాన అంశమైన మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా ఏడు కొత్త హై--స్పీడ్ రైలు కారిడార్‌ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ చర్యతో రోజువారీ ప్రయాణ సౌకర్యాల మెరుగుదల, ప్రాంతాల మధ్య ఆర్థిక సంబంధాల మెరుగుదల, వివిధ ప్రాంతాల మధ్య వస్తు ప్రవాహం, ఉత్పాదకత పెరుగుదల, ప్రయాణ సమయాలలో తగ్గుదల వలన 'ఆర్థిక హబ్'ల మధ్య కనెక్టివిటీ లాంటి ప్రయోజనాలు సిద్ధిస్తాయి. కారిడార్ల నిర్మాణం వలన తయారీ రంగం, సేవలు, నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

2025--26 బడ్జెట్‌తో పోల్చినప్పుడు 2026--27 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో మూలధన వ్యయంలో పెరుగుదలను 11.5 శాతంగా ప్రతిపాదించారు. తద్వారా నిర్మాణ రంగం, సిమెంటు, స్టీల్, యంత్రాలు, సేవలకు సంబంధించి డిమాండ్‌లో పెరుగుదల ఏర్పడవచ్చు. నిర్మాణ రంగంలోని శ్రామికులకు ప్రత్యక్షంగా ఉపాధి పెరగడంతోపాటు, లాజిస్టిక్స్; సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల సప్లయ్ గొలు సులో పరోక్షంగా ఉపాధి అవకాశాలు




ఎక్కువవు తాయి. మౌలిక సౌకర్యాలపై ప్రభుత్వ పెట్టుబడులలో పెరుగుదల వలన ప్రైవేటు సంస్థల వ్యయం, నష్ట భయం తగ్గుతాయి. ఆర్థిక వ్యవస్థ స్వల్ప కాలంలో పురోగమించడం ద్వారా 5 ట్రిలియన్ డాలర్ లక్ష్య సాధనకు వీలవుతుంది.

ఈక్విటీ డెరివేటివ్స్ అయిన ఫ్యూచర్స్, ఆప్షన్లపై సెక్యూరిటీల లావాదేవీ పన్నును పెంచడం వలన నిఫ్టీ, బీఎస్ఈ సెన్సెక్స్‌లో క్షీణత ఏర్పడింది. సెక్యూరిటీల లావాదేవీల పన్నును పెంచడంలో ట్రేడింగ్ కార్యకలాపాలు తగ్గుముఖం పడతాయి. పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని పెంపొందించడం, విదేశీ సంస్థాగత పెట్టుబడు (ఎఫ్ఐఐ)లను ఆకర్షించడంతో పాటు, ఉన్న పెట్టుబడులను నిలుపుకొనే విధంగా చర్యలు తీసుకోవడం, రాబోయే రోజుల్లో కార్పొరేటు రాబడులు మెరుగవు తాయనే విశ్వాసం కల్పించడం లాంటి అంశాలు మార్కెట్ పుంజుకోవడానికి దోహదపడతాయి.

### కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధించి బెయిల్‌పై వచ్చిన

# జోగి రమేష్‌కు సంఘీభావం తెలిపిన గుడివాడ అమర్‌నాథ్





చోడవరం విలేకరి :

కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించిన అనంతరం బెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి జోగి రమేష్ ప్రియతమ నేత మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఈరోజు కలిసి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈసందర్భం పురస్కరించుకొని అమర్నాథ్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ కేసులో అన్యాయంగా జైలుకు పంపారు. చంద్రబాబు నాయుడు ఆధారంలేని కేసులో ఇరికించి, జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఎదుర్కోలేక, జగన్మోహన్ రెడ్డి నమ్మిన వ్యక్తులపై, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి, భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు .

కూటమిపాలనలో ఫ్లెక్సీలు కట్టినా, సోషల్ మీడియా పోస్టింగ్ లు పెట్టినా కేసులు పెడుతున్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేవారిపై కేసులు సృష్టించి మరీ, జైళ్లకు పంపుతున్నాడు. కూటమి నాయకులు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు. న్యాయస్థానాలపై నమ్మకం ఉంచి, ధైర్యంగా న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

జోగి రమేష్ కుటుంబానికి వైఎస్ఆర్సిపి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా చంద్రబాబు, వైఎస్ఆర్సిపి నాయకులను ఇరికిస్తున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి తెలుగుదేశం నాయకులు పడుతున్న సంతోషం ఎక్కువ కాలం నిలబడదని గుర్తుంచుకోవాలి. తెలుగుదేశం నాయకులు, అవలంభిస్తున్న విష సంస్కృతి తిరిగి వాళ్ళు అనుభవించకూడదని కోరుకోవాలన్నారు.

జగన్ 2.ా అక్రమాలు చేసేవారు, కక్ష సాధింపులకు పాల్పడేవారు భయపడే విధంగా ఉంటుందన్నారు. అంతేకాక రెండు రోజుల క్రితం మాజీ మంత్రులు అంబటి రాంబాబు గారిపై జరిగిన దాడిని పూర్తిగా వైఎస్ఆర్సిపి ఖండిస్తుందన్నారు. దాడి చేసిన తెలుగుదేశం పార్టీ గూండాలని శిక్షించాలన్నారు.

# దిబ్బిడిలో ఘనంగా పైడిమాంబ అమ్మవారి పండుగ



బుచ్చియ్యపేట, విలేకరి

దిబ్బిడిలో మంగళవారం పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. వేకువ జాము నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమ చీర జాకెట్లు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పట్టణ ప్రాంతాలలో స్థిరపడిన వారంతో చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది. సాయంత్రం ఎడ్ల పరుగు పందెం పోటీలు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వడ్డాది పిఏసిఎస్ అధ్యక్షులు దొండా నరేష్, దిబ్బిడి మాజీ ఎంపీటీసీ గొన్నాబత్తుల శ్రీనివాసరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు సాయం రాజశేఖర్ (శేషు),గ్రామ నాయకులు సేనాపతి మణికంఠ, నాగరాజు, రామారావు,తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే ఇళ్లు ఖాళీచేయం...



నక్కపల్లి, విలేకరి:

భూనిర్వాసితులకు అధికారులు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇళ్లను కూలుస్తున్నారని మండలంలోని మూలపర్ర గ్రామంలో మంగళవారం జెసీబీని అడ్డుకున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తీరప్రాంతంలో రైతులనుంచి 4500 ఎకరాలు భూసేకరణచేసిన విషయంతెలిసిందే. ఈ భూముల్లో 2,020 ఎకరాలు ఆర్సల్‌మిట్టల్ స్టీల్‌ప్లాంట్, 2000ఎకరాలను బల్క్‌డ్రగ్‌కోసం కేటాయించారు. ఈ విధంగా సేకరించిన భూముల్లో చందనాడ, బుచ్చిరాజుపేట, తమ్మయ్యపేట, పాటిమీద, తుమ్మలపేట గ్రామాల్లో నివాస ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ గ్రామాల్లో నిర్వాసితులకు బోదిగల్లం సమీపంలో ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఈ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాస గృహాలను త్వరగా ఖాళీచేయాలని గత కొన్ని రోజులుగా అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. భూసేకరణ సమయంలో ఆర్‌అండ్‌ఆర్ కార్డులు, పూర్తిస్థాయిలో ప్యాకేజీ, ఆడపిల్లలకు ప్యాకేజీ అమలుచేయలేదని నిర్వాసితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు ప్రకటించిన హామీలను నెరవేర్చకుండా ఇక్కడ ఇళ్లు ఖాళీచేయమని చెబుతున్నారు. ఇళ్లను ఖాళీచేయడానికి ఆరునెలల గడువుఇవ్వాలని కోరుతున్నారు. అప్పటివరకు ఇళ్ల కూల్చివేతను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# జివిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 129 వినతులు



### అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి

విశాఖపట్నం (ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 129 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరంలో అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.


ఈ సందర్భంగా అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 129 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 06, మధురవాడ జోన్ కు 13, ఈస్ట్ జోన్ కు 29, వెస్ట్ జోన్ కు 05, నార్త్ జోనుకు 15, సౌత్ జోన్ కు 15, పెందుర్తి జోన్ కు 13, అగనంపూడి జోన్ కు 03, గాజువాక జోన్ కు 17, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఉ అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 14, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 33, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 129 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం అదనపు కమిషనర్లు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధించి బెయిల్‌పై వచ్చిన

# జోగి రమేష్‌కు సంఘీభావం తెలిపిన గుడివాడ అమర్‌నాథ్





చోడవరం విలేకరి :

కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించిన అనంతరం బెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి జోగి రమేష్ ప్రియతమ నేత మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఈరోజు కలిసి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈసందర్భం పురస్కరించుకొని అమర్నాథ్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ కేసులో అన్యాయంగా జైలుకు పంపారు. చంద్రబాబు నాయుడు ఆధారంలేని కేసులో ఇరికించి, జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఎదుర్కోలేక, జగన్మోహన్ రెడ్డి నమ్మిన వ్యక్తులపై, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి, భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు .

కూటమిపాలనలో ఫ్లెక్సీలు కట్టినా, సోషల్ మీడియా పోస్టింగ్ లు పెట్టినా కేసులు పెడుతున్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేవారిపై కేసులు సృష్టించి మరీ, జైళ్లకు పంపుతున్నాడు. కూటమి నాయకులు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు. న్యాయస్థానాలపై నమ్మకం ఉంచి, ధైర్యంగా న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

జోగి రమేష్ కుటుంబానికి వైఎస్ఆర్సిపి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా చంద్రబాబు, వైఎస్ఆర్సిపి నాయకులను ఇరికిస్తున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి తెలుగుదేశం నాయకులు పడుతున్న సంతోషం ఎక్కువ కాలం నిలబడదని గుర్తుంచుకోవాలి. తెలుగుదేశం నాయకులు, అవలంభిస్తున్న విష సంస్కృతి తిరిగి వాళ్ళు అనుభవించకూడదని కోరుకోవాలన్నారు.

జగన్ 2.ా అక్రమాలు చేసేవారు, కక్ష సాధింపులకు పాల్పడేవారు భయపడే విధంగా ఉంటుందన్నారు. అంతేకాక రెండు రోజుల క్రితం మాజీ మంత్రులు అంబటి రాంబాబు గారిపై జరిగిన దాడిని పూర్తిగా వైఎస్ఆర్సిపి ఖండిస్తుందన్నారు. దాడి చేసిన తెలుగుదేశం పార్టీ గూండాలని శిక్షించాలన్నారు.

# దిబ్బిడిలో ఘనంగా పైడిమాంబ అమ్మవారి పండుగ



బుచ్చియ్యపేట, విలేకరి

దిబ్బిడిలో మంగళవారం పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. వేకువ జాము నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమ చీర జాకెట్లు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పట్టణ ప్రాంతాలలో స్థిరపడిన వారంతో చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది. సాయంత్రం ఎడ్ల పరుగు పందెం పోటీలు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వడ్డాది పిఏసిఎస్ అధ్యక్షులు దొండా నరేష్, దిబ్బిడి మాజీ ఎంపీటీసీ గొన్నాబత్తుల శ్రీనివాసరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు సాయం రాజశేఖర్ (శేషు),గ్రామ నాయకులు సేనాపతి మణికంఠ, నాగరాజు, రామారావు,తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే ఇళ్లు ఖాళీచేయం...



నక్కపల్లి, విలేకరి:

భూనిర్వాసితులకు అధికారులు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇళ్లను కూలుస్తున్నారని మండలంలోని మూలపర్ర గ్రామంలో మంగళవారం జెసీబీని అడ్డుకున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తీరప్రాంతంలో రైతులనుంచి 4500 ఎకరాలు భూసేకరణచేసిన విషయంతెలిసిందే. ఈ భూముల్లో 2,020 ఎకరాలు ఆర్సల్‌మిట్టల్ స్టీల్‌ప్లాంట్, 2000ఎకరాలను బల్క్‌డ్రగ్‌కోసం కేటాయించారు. ఈ విధంగా సేకరించిన భూముల్లో చందనాడ, బుచ్చిరాజుపేట, తమ్మయ్యపేట, పాటిమీద, తుమ్మలపేట గ్రామాల్లో నివాస ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ గ్రామాల్లో నిర్వాసితులకు బోదిగల్లం సమీపంలో ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఈ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాస గృహాలను త్వరగా ఖాళీచేయాలని గత కొన్ని రోజులుగా అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. భూసేకరణ సమయంలో ఆర్‌అండ్‌ఆర్ కార్డులు, పూర్తిస్థాయిలో ప్యాకేజీ, ఆడపిల్లలకు ప్యాకేజీ అమలుచేయలేదని నిర్వాసితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు ప్రకటించిన హామీలను నెరవేర్చకుండా ఇక్కడ ఇళ్లు ఖాళీచేయమని చెబుతున్నారు. ఇళ్లను ఖాళీచేయడానికి ఆరునెలల గడువుఇవ్వాలని కోరుతున్నారు. అప్పటివరకు ఇళ్ల కూల్చివేతను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# జివిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 129 వినతులు



### అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి

విశాఖపట్నం (ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 129 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరంలో అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 129 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 06, మధురవాడ జోన్ కు 13, ఈస్ట్ జోన్ కు 29, వెస్ట్ జోన్ కు 05, నార్త్ జోనుకు 15, సౌత్ జోన్ కు 15, పెందుర్తి జోన్ కు 13, అగనంపూడి జోన్ కు 03, గాజువాక జోన్ కు 17, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఠ అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 14, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 33, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 129 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం అదనపు కమిషనర్లు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

సంపాదకీయం

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫర వాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాదం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ప్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

## భారత జాతీయ ఉద్యమానికి బీజం..

# సహాయ నిరాకరణ ఉద్యమం

### ఫిబ్రవరి 4న చౌరి_ చౌరాలో జరిగిన ఘటన సందర్భంగా



భారతదేశ చరిత్రలో జాతీయ ఉద్యమం ఒక అపూర్వ ఘట్టం. జవహర్లాల్ నెహ్రూ తన ఆత్మ చరిత్ర "డిస్కవరీ ఆఫ్ ఇండియాలో" చెప్పినట్టు ప్రపంచంలోని ఈ ఉద్యమాలు దీనికి ఏవీ సాటి రావు అన్నది అక్షర సత్యం. క్రీస్తుశకం 19వ శతాబ్దంలో బ్రిటిష్ పాలనతో వచ్చిన వ్యవస్థాగత మార్పు విద్యావంతులైన ఒక కొత్త సామాజిక వర్గ ఆవిర్భావానికి దారి తీసింది. పాశ్చాత్య విద్య సాంస్కృతితో ప్రభావితులైన విద్యార్థికులు సామాజిక ఉద్యమాలకు పూనుకున్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం: 1919 లో జరిగిన సంఘటనలు దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి సహాయ నిరాకరణకు బీజం వేశాయి. సైతాను ప్రభుత్వానికి ఏ రూపంలోనైనా సహాయపడడం పాపం అని గాంధీజీకి అర్థమైంది. స్వరాజ్యమే అంతిమ లక్ష్యంగా ప్రజా మద్దతుతో శాంతియుత ఆశీర్వాద ఉద్యమానికి గాంధీజీ రూపకల్పన చేశారు. సహాయ నిరాకరణ పై గాంధీజీ రూపొందించిన చారిత్రక తీర్మానాన్ని 1920లో జరిగిన కలకత్తా నాగపూర్ సమావేశాల్లో కాంగ్రెస్ ఆమోదించింది. బ్రిటిష్ ప్రభుత్వం మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా తనకు ప్రకటించిన కైసర్_ఇ_హింద్ బిరుదును 1920 ఆగస్టులో తిరిగి ఇచ్చివేశాడు. ఆ తర్వాత చాలామంది బ్రిటిష్ ప్రభుత్వం తమకు ఇచ్చిన బిరుదులను పథకాలను త్యజించారు. 1920 నవంబర్లో జరిగిన ఎన్నికల ప్రజలు బహిష్కరించారు. 1921 ప్రారంభంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యార్థులుసమ్మెకు దిగారు. బ్రిటిష్ వ్యతిరేకత మొట్టమొదటిసారిగా జాతీయ ఉద్యమం రూపు దాల్చింది. అహింసాహితంగా ఉద్యమం కొనసాగాలని స్పష్టం చేశారు. ఉద్యమం చాలావరకు అహింసాహితంగానే కొనసాగినప్పటికీ అక్కడికక్కడ హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో గాంధీజీ హఠాత్తుగా ఆందోళనలు ఆపేస్తూ నిర్ణయం తీసుకున్నాడు.

సహాయ నిరాకరణ విధానాలు: సహాయ నిరాకరణ పిలుపునకు దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రజలందరిలోనూ ఉత్సాహం పొంగి పొరలు విద్యార్థులు ఉపాధ్యాయులు తమ విద్యాసంస్థల నుండి బయటకు వచ్చి బీహార్ కాశీ విద్యాపీఠ్ గుజరాత్ విద్యాపీట్ జామియా మిలియా ఇస్లామియా వంటి జాతీయవాద విద్యాసంస్థల్లో చేరారు. ఎందరో న్యాయవాదులు అద్భుతంగా సాగుతున్న తమ వృత్తిని వదిలేశారు. స్వదేశీ చరకాలు జాతీయ ప్రతీకలుగా మారాయి. అధికారిక కార్యక్రమాలను బహిష్కరించారు. ఎన్నికల ప్రక్రియ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. వేల్స్ యువరాజు పర్యటనను దేశంలోని పలుచోట్ల బహిష్కరించారు. గ్రామీణ ప్రాంతాలు కూడా రాజకీయంగా చైతన్యవంతమయ్యాయి. మేద్నాపూర్లో రైతులు పన్నులు చెల్లించేందుకు నిరాకరించారు. అస్సాం తేయాకు తోటల్లోని కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. విజయవాడలో స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. రాయబరేలి పైజాబాదులలో కౌలు రైతులు కప్పం చెల్లించేందుకు నిరాకరించారు. చోటా నాగపూర్ ప్రాంతంలోని ఆదివాసీలు పన్నులు చెల్లించడం నిలిపివేశారు. పంజాబ్లో గురుద్వారాల నిర్వహణలో అవినీతి నిర్మూలన ఉద్యమం నడుము బిగించింది.

సహాయ నిరాకరణ ఉద్యమ ఫలితాలు: సహాయ నిరాకరణతో ప్రజల్లో పెద్ద మార్పు సంభవించింది. ప్రభుత్వం తమ శక్తి సామర్థ్యాలను గుర్తించడం ప్రారంభించింది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం సాధ్యం కాదని గుర్తించిన ప్రభుత్వం అణిచివేత చర్యలు ప్రారంభించింది. జాతీయ నేతలను జై ళ్లలోకి పంపసాగింది. ప్రభుత్వం కాంగ్రెస్ ఖిలాఫత్ సంస్థలను చట్ట వ్యతిరేక సంస్థలుగా ప్రకటించింది. సమావేశాలు ర్యాలీలను నిషేధించింది. సామూహిక అరెస్టులకు తెర లేపింది. ప్రజలు మాత్రం జైలు అన్న అరెస్టులను భయపడడం మానేశారు. జైళ్ళను ప్రార్థమానా మందిరాలుగా భావించడం ప్రారంభించారు. 1922 ఫిబ్రవరి 4వ తేదీన భారతం లోని సామూహిక శాసనోల్లంఘన కార్యక్రమాన్ని గాంధీజీ ప్రకటించారు. అయితే అంతకంటే ముందే ఉత్తర ప్రదేశ్ లోని చౌరీ _చౌర లో జరిగిన హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. అక్కడ రైతులపై పోలీసులు కాల్పులు జరపడంతో ఆగ్రహించిన ప్రజలు పోలీస్ స్టేషన్ పై దాడి చేసి దాన్ని కాల్చివేశారు. దాంతో 22 మంది పోలీసులు సజీవ దహనమయ్యారు. ఈ సంఘటనను తీవ్రంగా తీసుకున్న గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని అర్ధాంతరంగా ముగిస్తూ నిర్ణయం తీసుకున్నాడు. గాంధీజీ సలహాతో సహాయ నిరాకరణకు బదులుగా నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ విధంగా 1922 ఫిబ్రవరి 4వ తేదీన చౌరా_చౌరి ఘటన చరిత్ర పుటల్లో గణితికెక్కిన సంఘటనగా చరిత్రలో నిలిచిపోయింది.

**పందిరి: శ్రీనివాసులు.**
ఎంఏ( జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజే (జర్నలిజం), పిజిడిసిజే( జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

### తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు

హైదరాబాద్ : తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది.

# అవయవ మార్పిడిలో భారత వైద్య విప్లవం

**రాజ్ వీర్ సింగ్ యాదవ్ పరిశోధన ప్రస్తానం**

**ఫిబ్రవరి 4...మూడు రాష్ట్రపతుల గౌరవ శస్త్ర వైద్యుడు**

**— రాజ్ వీర్ సింగ్ యాదవ్ వర్ధంతి**



ఆధునిక భారత వైద్య చరిత్రలో అవయవ మార్పిడి శాస్త్రం ఒక విప్లవాత్మక మలుపు తిరిగిన ఘట్టంగా నిలిచింది. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడే లక్షలాది రోగులకు కొత్త జీవనావకాశాలను కల్పించిన కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స రంగంలో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిన మహోన్నత వైద్య శాస్త్రవేత్తల్లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ అగ్రగణ్యుడు. ఆయన చేసిన కృషి కేవలం ఒక శస్త్రచికిత్స విజయానికి పరిమితం కాకుండా, భారత వైద్య విజ్ఞానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన చారిత్రక అధ్యాయంగా నిలుస్తుంది.

ఆర్. వి. ఎస్. యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బదౌన్ జిల్లా నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, విద్య పట్ల అపారమైన ఆసక్తి, మానవ సేవ పట్ల గాఢమైన నిబద్ధత ఆయన జీవిత దిశను నిర్ణయించాయి. లక్నో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించిన ఆయన 1961లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1964లో ఎంఎస్ (సర్జరీ) పట్టాను పొందారు. శస్త్ర చికిత్సలో ప్రావీణ్యం సాధించాలన్న ఆకాంక్షతో అంతర్జాతీయ స్థాయిలో మరింత శిక్షణ పొందిన ఆయన 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఐసిఎస్ (జనరల్ సర్జరీ), 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఎసిఎస్ (సాధారణ శస్త్రచికిత్స) వంటి ప్రతిష్ఠాత్మక గౌరవాలను అందుకున్నారు.

వైద్య వృత్తిలో ప్రారంభ దశ నుంచే యాదవ్ సంప్రదాయ శస్త్రచికిత్సలకు మాత్రమే పరిమితం కాకుండా, అప్పటివరకు భారతదేశంలో అరుదుగా చర్చకు వచ్చిన అవయవ మార్పిడి శాస్త్రంపై దృష్టి సారించారు. మూత్ర పిండాల వైఫల్యం కారణంగా ప్రతీ ఏడాది వేలాది మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్న వాస్తవం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. డయాలిసిస్ వంటి చికిత్సలు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తుండగా, శాశ్వత పరిష్కారంగా కిడ్నీ మార్పిడి అవసరమని ఆయన స్పష్టంగా గ్రహించారు. అయితే అప్పటి భారత వైద్య వ్యవస్థలో సాంకేతిక పరిమితులు, శిక్షణా లోపాలు, నైతిక సందేహాలు ఈ రంగ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి.

ఈ పరిస్థితుల మధ్యనే 1973లో చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్)లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ భారతదేశంలో మొట్టమొదటి విజయవంతమైన మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇది భారత వైద్య చరిత్రలో ఒక మైలురాయి. అప్పటివరకు విదేశీ వైద్య సంస్థలకే పరిమితమైన ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను దేశీయ స్థాయిలో సాధించడం ద్వారా ఆయన లక్షలాది భారతీయులకు ఆశాజ్యోతిని వెలిగించారు. ఈ విజయం భారతదేశంలో అవయవ మార్పిడి కార్యక్రమాలకు పునాది వేసింది.

కిడ్నీ మార్పిడిలో సాధించిన విజయంతో యాదవ్ అక్కడితో ఆగలేదు. మూత్రపిండాల సంబంధిత జన్యు లోపాలతో గర్భస్థ శిశువులు ఎదుర్కొనే సమస్యలపై ఆయన దృష్టి మరింత కేంద్రీకృతమైంది. గర్భంలోనే కిడ్నీలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, జన్మించిన వెంటనే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యానికి దారితీసే పరిస్థితులు అనేక కుటుంబాలను విషాదంలో ముంచుతున్నాయి. ఈ సమస్యలకు పుట్టిన తర్వాత చేసే చికిత్సలు పరిమిత ఫలితాలే ఇస్తున్నాయని గ్రహించిన యాదవ్, గర్భస్థ దశలోనే శస్త్రచికిత్స ద్వారా జోక్యం చేసుకునే అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు.

ఇదే సందర్భంలో ఆయన చేసిన పరిశోధనలు మూత్ర పిండ మార్పిడీ లేదా ఫీటల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే విప్లవాత్మక భావనకు దారి తీశాయి. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం అనేది అత్యంత సున్నితమైన ప్రక్రియ. ఇది కేవలం శస్త్ర నైపుణ్యమే కాకుండా భ్రూణ విజ్ఞానం, ఇమ్యూనాలజీ, జన్యు వైద్య శాస్త్రం, ప్రసూతి వైద్యం వంటి అనేక విభాగాల సమన్వయాన్ని కోరుతుంది. యాదవ్ ఈ అన్ని రంగాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయంగా సాధ్యమైన మార్గాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

మూత్ర పిండ మార్పిడీ శస్త్రచికిత్స లక్ష్యం గర్భంలోనే శిశువు మూత్రపిండాల పనితీరును ప్రారంభించడం లేదా కనీసం ప్రాణాపాయ స్థితిని నివారించడం. పుట్టిన వెంటనే డయాలిసిస్ వంటి కఠిన చికిత్సలకు లోనవ్వాల్సిన పరిస్థితిని తగ్గించడం, శిశువు సాధారణ శారీరక అభివృద్ధికి అవకాశం కల్పించడం ఈ విధానంతో సాధ్యమవుతుందని ఆయన పరిశోధనలు సూచించాయి. ఈ ఆలోచన అప్పటి వైద్య ప్రపంచంలో విస్తృత చర్చకు దారితీసింది.

యాదవ్ చేసిన కృషిలో మరో ముఖ్యమైన అంశం వైద్య నైతికత. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం తల్లి ఆరోగ్యం, శిశువు భవిష్యత్తు వంటి అంశాలతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయం. అందువల్ల చికిత్స ప్రయోజనాలు, ప్రమాదాలు, విజయావకాశాలను శాస్త్రీయంగా అంచనా వేసిన తర్వాత మాత్రమే ఈ విధానాలను అనుసరించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ఈ బాధ్యతాయుత దృక్పథమే ఆయనను కేవలం శస్త్రచికిత్స నిపుణుడిగా కాకుండా మానవతా విలువలతో కూడిన వైద్య శాస్త్రవేత్తగా నిలిపింది.

డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ చేసిన సేవలకు గుర్తింపుగా 1982లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆయన భారతదేశంలో మొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రవైద్యుడిగా ఈ గౌరవాన్ని అందుకోవడం మరో చారిత్రక ఘట్టం. ఇది ఆయన వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా భారత వైద్య శాస్త్రానికి దక్కిన గౌరవంగా భావించబడింది.

వైద్య రంగంలో ఆయన ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. వరుసగా ముగ్గురు భారత రాష్ట్రపతులు — డాక్టర్ నీలం సంజీవ రెడ్డి, జ్ఞానీ జైల్ సింగ్, ఆర్. వెంకట రామన్ — లకు గౌరవ శస్త్ర వైద్యుడిగా సేవలందించడం ఆయనపై దేశం ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ బాధ్యతల్లో ఆయన అత్యున్నత వృత్తి నైపుణ్యాన్ని, నైతిక విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలిచారు. 2006 ఫిబ్రవరి 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

మొత్తానికి డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ జీవితం భారత వైద్య విజ్ఞానంలో ఒక ప్రేరణాత్మక అధ్యాయం. మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను భారతదేశంలో సాధ్యంగా మార్చిన విజ్ఞానిగా, ఫీటల్ కిడ్నీ మార్పిడీ వంటి అత్యాధునిక ఆలోచనలకు బాటలు వేసిన శాస్త్రవేత్తగా ఆయన చేసిన కృషి తరతరాల వైద్యులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. మానవ జీవితాన్ని కాపాడాలన్న సంకల్పం, శాస్త్రీయ దృష్టి, నైతిక బాధ్యత — ఈ మూడు సమన్వయంతో ముందుకు సాగిన ఆయన ప్రయాణం భారత వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**

# మీ వేలు ఎవరిని ఎన్నుకోబోతోంది?

**వేలిపై సిరా చుక్క పడబోతోంది.. ఐదేళ్ల భవిష్యత్తును శాసించబోతోంది. ఆ చిన్న గుర్తు కేవలం ఓటుకు సాక్ష్యం మాత్రమే కాదు, మీ వీధి వెలుగుకు, మీ పట్టణ ప్రగతికి అది ఒక బలమైన హామీ. మురికి కాల్వల నిర్వహణ నుంచి మున్సిపల్ కార్యాలయాల పారదర్శకత వరకు మన నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే క్షేత్రస్థాయి సమరానికి తెలంగాణ వేదికైంది. ఈ ఎన్నికలు కేవలం అధికారం కోసం జరిగే పోటీ కాదు ప్రజాస్వామ్య ఫలాలను నేరుగా ప్రజల ముంగిటకు చేర్చే ఒక మహత్తర అవకాశం. మీ వార్డు ప్రగతి రథ సారధి ఎవరో నిర్ణయించే సమయం వచ్చేసింది.**

### పట్టణ ప్రగతికి దిక్సూచి:

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పురపాలక ఎన్నికలు క్షేత్రస్థాయి పాలనకు అసలైన పునాదులుగా నిలుస్తాయి. పట్టణ ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి ప్రాథమిక సేవలన్నీ పురపాలక వ్యవస్థ ద్వారానే అమలవుతాయి. అందుకే ఈ ఎన్నికల్లో పౌరుల చురుకైన భాగస్వామ్యం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అత్యంత ఆవశ్యకం. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో, పారదర్శకమైన పురపాలక పాలన పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

### గణాంకాల్లో ప్రజా చైతన్యం:

రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం విడుదల చేసిన సమాచారం ప్రకారం, తెలంగాణలో 116 మునిసిపాలిటీలు, 7 నగర పాలక సంస్థలు ఈ ఎన్నికల్లో భాగస్వామ్యమవుతున్నాయి. మొత్తం 2,996 వార్డుల్లో సుమారు 52,43,023 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. వీరిలో 26,80,014 మంది మహిళా ఓటర్లు, 25,62,639 మంది పురుష ఓటర్లతో పాటు 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ విస్తృత పౌర భాగస్వామ్యం పట్టణ పాలనలో సంభవించబోయే సానుకూల మార్పులకు స్పష్టమైన సూచిక.

### రాజకీయ బహుముఖ పోటీ:

ఈసారి పురపాలక ఎన్నికలు బహుముఖ పోటీతో రసవత్తరంగా సాగుతున్నాయి. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, భారత జాతీయ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాద్–ఉల్–ముస్లిమిన్, తెలంగాణ జన సమితి, బాహుజన్ సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ కొన్ని నగర ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని కొనసాగిస్తాయి. అదనంగా, ఇతర చిన్న పార్టీలతో పాటు వేల సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండటంతో ప్రతి వార్డులో సగటున 6 నుంచి 8 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అంచనా. ఇది ఎన్నికలను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తోంది.

### పాలనా కాలక్రమం:

ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ అధికారిక ప్రకటనల ప్రకారం, పురపాలక పోలింగ్ ఫిబ్రవరి 11, 2026న ఒకే విడతలో నిర్వహించనున్నారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా అంతరాయం కలిగితే ఫిబ్రవరి 12న తిరిగి పోలింగ్ నిర్వహించే వెసులు బాటు ఉంది. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించగా, ఫిబ్రవరి 16న మేయర్లు లేదా చైర్మన్ల ఎంపికతో ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఇది రాజ్యాంగపరమైన గడువులకు అనుగుణంగా, స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేసేందుకు చేపడుతున్న చట్టబద్ధమైన ప్రక్రియ.

### న్యాయపరమైన విధి:

రాజ్యాంగ దత్తమైన అధికారం భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ భాగం, పన్నెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులు నేరుగా ప్రజల ప్రాథమిక అవసరాలతో ముడిపడి ఉన్నాయి. స్థానిక స్వపరిపాలన అనేది కేవలం అధికార వికేంద్రీకరణ మాత్రమే కాదు, అది పౌరుడికి అప్పగించిన సామాజిక బాధ్యత. ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతంగా, విచక్షణతో ఓటు వేయడం ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం. కుల మతాలకు అతీతంగా అభివృద్ధినే ప్రమాణంగా తీసుకుని ఓటు వేయడమే పరిపక్వ ప్రజాస్వామ్య లక్షణం.

### వివేకంతో కూడిన తీర్పు:

పట్టణ భవిష్యత్తుకు బాట పురపాలక ఎన్నికలు కేవలం తాత్కాలిక నినాదాల పోటీ కాదు ఇవి మన నగరాల భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపులు. వేలిపై పడే సిరా చుక్క బాధ్యతకు చిహ్నమైతే, ఆ వేలు ఎన్నుకున్న నాయకత్వమే పట్టణ వికాసానికి ప్రాణం. ఎన్నికలతో ప్రజాస్వామ్యం ముగియదు, అక్కడే బాధ్యతాయుత పాలన మొదలవుతుంది. మీ వీధి వెలగాలంటే, మీ పట్టణం గెలవాలంటే ఫిబ్రవరి 11న మీ ఓటు హక్కును చట్టబద్ధంగా, విచక్షణతో వినియోగించుకోవడమే నిజమైన పౌర ధర్మం. వివేకంతో ఓటు వేద్దాం.. వికాసానికి దారి చూపుదాం.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**





# 'హనీ' ట్రైలర్ లాంచ్‌లో దివి వాద్య కామెంట్స్ వైరల్...

## బెదిరిస్తారు, ఆ తర్వాత మామిడికాయలు ఇస్తారు...

బుల్లితెరపై ప్రసారమైన పాపులర్ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 4 ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న తెలుగు నటి దివి వాద్య. బిగ్ బాస్ షో అనంతరం వరుస సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. తాజాగా ఆమె కీలక పాత్రలో నటించిన తెలుగు హారర్ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రం 'హనీ' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర, నటి దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటుడు రాజా రవీంద్ర కూడా ముఖ్య పాత్ర పోషించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో చిత్రబృందం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దివి వాద్య చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈవెంట్‌లో మాట్లాడిన దివి మొదట దర్శకుడు కరుణ కుమార్‌తో పని చేయాలనే తన కోరికను వ్యక్తపరుస్తూ, పలాస సినిమా సమయంలో కలిసినా అప్పట్లో అవకాశం రాలేదని, ఈ కథ వినగానే చాలా ఎగ్జైటెడ్‌గా ఫీలయ్యానని తెలిపింది. నవీన్ చంద్ర, దివ్య పిళ్లై, రాజా రవీంద్ర వంటి అనుభవజ్ఞులైన నటులతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందని, ఈ సినిమా ప్రేక్షకులను వెంటాడే విధంగా ఉంటుందని, అందరూ ఫిబ్రవరి 6న థియేటర్లకు వెళ్లి చూడాలని కోరింది. అనంతరం మీడియా ప్రతినిధులు ఆమె పాత్ర గురించి ప్రశ్నించగా, ట్రైలర్‌లో కనిపిస్తున్నట్లు తన క్యారెక్టర్‌లో డార్క్ షేడ్స్ ఉంటాయని సింపుల్‌గా సమాధానం ఇచ్చింది. అయితే ఆమె అలా చెప్పగానే పక్కనే ఉన్న రాజా రవీంద్ర "ఏయ్" అంటూ సరదాగా వారించడం అక్కడ నవ్వులు పూయించింది. దానికి స్పందించిన దివి "చెప్పొద్దా?" అంటూ సరదాగా ప్రశ్నించగా, రాజా రవీంద్ర నిశ్శబ్దంగా ఉండిపోయాడు. వెంటనే దివి "ఇలా అందరి ముందు బెదిరిస్తారు... ఎవరు లేనప్పుడు మాత్రం మామిడి కాయలు ఇస్తారు" అని చమత్కరించడంతో హాల్ మొత్తం నవ్వులతో మార్మోగింది. దాంతో రాజా రవీంద్ర షూటింగ్ సమ్మర్‌లో జరిగిన విషయమని వివరణ ఇచ్చాడు. రిపోర్టర్లు మామిడి కాయల విషయంపై అడగగా, సెట్స్‌లో రాజా రవీంద్ర గారి హాస్పిటాలిటీ చాలా బాగుండేదని, అదే ఉద్దేశంతో అలా అన్నానని దివి క్లారిటీ ఇచ్చింది. అనంతరం తన పాత్రపై మాట్లాడుతూ, సినిమాలో తన డార్క్ సైడ్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుందని, ఇలాంటి నెగెటివ్ లేదా డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలు భవిష్యత్తులో మరింత వస్తాయని ఆశిస్తున్నానని చెప్పింది. దర్శకుడు కరుణ కుమార్ తన నుంచి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తీసుకున్నారని, తానేనా ఇలా చేశానని అనిపించేలా పని చేయించారని పేర్కొంది. మొత్తానికి 'హనీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దివి వాద్య చేసిన సరదా వ్యాఖ్యలు, రాజా రవీంద్రతో జరిగిన ఫన్నీ మోమెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

# మరో మాస్ కాంబోకి సిద్ధమైన బాలయ్య


## ..మలయాళ దర్శకుడితో భారీ సినిమా

నట సింహం, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ అంటే పవర్‌ఫుల్ పాత్రలు, మాస్ డైలాగులు, హై వోల్టేజ్ యాక్షన్ సీన్స్ గుర్తుకొస్తాయి. 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్' వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు అందుకున్న బాలయ్య... ఇటీవల విడుదలైన 'అఖండ 2' విషయంలో మాత్రం అభిమానులను కొంత నిరాశపరిచారనే టాక్ వినిపించింది. కథ పరంగా అంచనాలు అందుకోలేకపోయినా, ఈ చిత్రం రూ.100 కోట్ల మార్క్ దాటి బాలకృష్ణ స్టార్ పవర్ మరోసారి నిరూపించుకుంది. ప్రస్తుతం బాలకృష్ణ దర్శకుడు గోపీచంద్ మలినేనితో ఓ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం... ఈ ప్రాజెక్ట్‌కు మొదట అనుకున్న కథను పక్కనపెట్టి, మరింత పవర్‌ఫుల్ మరియు కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన కొత్త కథతో ముందుకు వెళ్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. బాలయ్య ఇమేజ్‌కు తగ్గట్టుగా భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఎలివేషన్ సీన్స్ ఈ సినిమాలో ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయని తెలుస్తోంది. ఇదే సమయంలో టాలీవుడ్‌లో మరో ఆసక్తికర వార్త హల్‌చల్ చేస్తోంది. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన స్టైలిష్ యాక్షన్ దర్శకుడు హనీఫ్ అదెనితో బాలకృష్ణ ఓ భారీ చిత్రం చేయబోతున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా రాకపోయినా... ఈ కాంబినేషన్ వార్తలతోనే బాలయ్య అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. హనీఫ్ అదెని పేరు వినగానే స్టైలిష్ యాక్షన్, రా ఎనర్జీ, ఇంటెన్స్ విజువల్స్ గుర్తుకొస్తాయి. ఆయన సినిమాల్లో కథకన్నా ప్రెజెంటేషన్, స్క్రీన్‌పై కనిపించే ఎమోషనల్ హై మరియు యాక్షన్ ఇంపాక్ట్‌కి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ఇటీవల విడుదలైన 'మార్కో' సినిమాతో దక్షిణాది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన హనీఫ్... హింసాత్మక సన్నివేశాలపై విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, టార్గెటెడ్ మాస్ ఆడియెన్స్‌ను బాగా మెప్పించారు. ఇలాంటి టేకింగ్ స్టైల్ బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు మరింత బలాన్నిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ వార్తలపై క్లారిటీ రావాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే.



# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్

గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ? ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్ధానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.



# పాప్ దిగ్గజం బయోపిక్.. 'మైఖేల్' ట్రైలర్ విడుదల

పాప్ దిగ్గజం మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ 'మైఖేల్' . ఈ సినిమా ట్రైలర్‌ను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో మైఖేల్ జాక్సన్ పాత్రను ఆయన సొంత మేనల్లుడు జాఫర్ జాక్సన్ పోషిస్తుండటం విశేషం. ట్రైలర్‌లో జాఫర్ తన నటన, డ్యాన్స్ మూమెంట్స్ మరియు బాడీ లాంగ్వేజ్‌తో అచ్చం మైఖేల్ జాక్సన్‌ను గుర్తు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాడు. ప్రముఖ దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం, మైఖేల్ జాక్సన్ చిన్నతనం నుంచి గ్లోబల్ సూపర్ స్టార్‌గా ఎదిగిన ప్రయాణాన్ని, ఆయన ఎదుర్కొన్న వ్యక్తిగత సవాళ్లను తండ్రి జో జాక్సన్‌తో ఉన్న సంక్లిష్ట సంబంధాలను కళ్ళకు కట్టినట్లు చూపించబోతోంది. ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో కోల్మన్ డొమింగో, నియా లాంగ్ మైఖేల్ తల్లిదండ్రులుగా నటించగా, మైల్స్ టెల్లర్ కీలకమైన మేనేజర్ పాత్రలో కనిపించనున్నారు.




# శరవేగంగా వారణాసి మూవీ షూటింగ్

## రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్ల క్యూ అంటూ వార్తలు

బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయి దాటి పాన్ వరల్డ్ రేంజ్‌కి దూసుకువెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా హాలివుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ హీరో పృధ్వి రాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో మహేశ్ బాబు- ప్రియాంక చోప్రాపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు టాక్. ఈ షెడ్యూల్ క్లోజ్ అయిన వెంటనే, చిత్ర బృందం జార్జియా వెళ్లడానికి రడీ అవుతుందని సమాచారం. ఇదే టైంలో ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్లు క్యూ కడుతున్నారని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏపీ, తూర్పు గోదావరి ఏరియాకు రూ.18 కోట్ల ఆఫర్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నిజానికి ఈ రేంజ్‌లో భారీ ఆఫర్లు వచ్చినా తక్షణమే బిజినెస్ స్టార్ట్ చేసేందుకు జక్కన్న టీమ్ ఆసక్తిగా లేదని సమాచారం. ఎందుకంటే బాహుబలి, ఆర్ఆర్ఆర్ తరహాలోనే వారణాసి మూవీ విషయంలో కూడా రాజమౌళి స్ట్రాటజీ ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అందుకే వారణాసి సినిమా పూర్తయ్యాకే పూర్తి స్థాయి మార్కెట్ వ్యూహంతో డిస్ట్రిబ్యూషన్‌కు వెళ్లాలని రాజమౌళి టీం ప్లాన్ అని చెబుతున్నారు.




# దురంధర్-2 షూట్‌లో డ్రోన్ వినియోగం

## నిషేధిత ప్రాంతం కావడంతో పోలీస్ కేసు

ముంబైలోని హై-సెక్యూరిటీ జోన్‌లో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ కెమెరాను ఉపయోగించినందుకు గాను బాలీవుడ్ మూవీ 'ధురంధర్ 2' చిత్ర బృందంపై ముంబై పోలీసులు కేసు నమోదు చేశారు. దక్షిణ ముంబైలోని పోర్ట్ ప్రాంతంలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా డ్రోన్‌ను వినియోగించినందుకు చిత్ర లొకేషన్ మేనేజర్ రింకూ రాజ్‌పాల్ వాల్మీకిపై పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు సమాచారం. గత మూడు రోజులుగా ముంబై ఫోర్ట్ ప్రాంతంలో 'ధురంధర్ 2' షూటింగ్ కొనసాగుతుండగా, చిత్ర బృందం ఈ చారిత్రాత్మక ఫోర్ట్ ప్రాంతాన్ని పాకిస్తాన్‌లోని ఒక పాత వీధిని తలపించేలా సెట్ వేసింది. ఫిబ్రవరి 1న జరిగిన షూటింగ్‌లో ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కూడా పాల్గొన్నారు. ఆ సమయంలోనే నిబంధనలకు విరుద్ధంగా గాలిలోకి డ్రోన్‌ను ఎగురవేయడం పోలీసుల దృష్టికి వచ్చింది. అయితే ముంబైలోని పోర్ట్ ప్రాంతం ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలకు కేంద్రం కావడంతో ఇక్కడ భద్రతా కారణాల దృష్ట్యా డ్రోన్ల వినియోగంపై కఠినమైన ఆంక్షలు అమలులో ఉన్నాయి. అలాగే డ్రోన్ ఎగురవేయడానికి ముందు తీసుకోవాల్సిన తప్పనిసరి అనుమతులను చిత్ర యూనిట్ తీసుకోలేదని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు లొకేషన్ మేనేజర్‌కు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటనలో ఎవరినీ అరెస్టు చేయనప్పటికీ, భద్రతా నిబంధనల ఉల్లంఘనపై కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు స్పష్టం చేశారు. హై-సెక్యూరిటీ జోన్లలో షూటింగ్ జరుపుకునేటప్పుడు చట్టపరమైన అనుమతులు కచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ



సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిల్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

### క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు – ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిఠారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

## పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

## పసుపు పాలు
# తాగుతున్నారా?

**అయితే ఈ ఒక్క పొరపాటు అస్సలు చేయకండి..**

భారతీయ ఇళ్లలో రాత్రి పడుకునే ముందు పసుపు పాలు తాగడం అనేది ఒక ఆచారం. జలుబు చేసినా, ఒళ్లు నొప్పులుగా ఉన్నా, రోగనిరోధక శక్తి పెంచుకోవాలన్నా మనకు గుర్తొచ్చే మొదటి చిట్కా ఇదే.



అయితే మనలో చాలామంది పసుపు పాలు తయారు చేసేటప్పుడు ఒక కీలకమైన పొరపాటు చేస్తున్నారని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ ఒక్క తప్పు వల్ల పసుపులోని గుణాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. పసుపులో కర్కుమిన్ అనే అద్భుతమైన పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. అయితే కర్కుమిన్‌కు ఒక బలహీనత ఉంది. ఇది మన రక్తంలో అంత సులభంగా కలిసిపోదు. మనం పసుపును కేవలం పాలతో కలిపి తాగితే అందులోని కర్కుమిన్ శరీరానికి పూర్తిగా అందదు. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో చిటికెడు మిరియాల పొడి తప్పనిసరిగా వేయాలి. మిరియాల్లో పైపెరిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది పసుపులోని కర్కుమిన్‌ను శరీరం గ్రహించే శక్తిని ఏకంగా 2,000% పెంచుతుంది. అంటే మీరు మిరియాలు వేయకుండా పసుపు పాలు తాగితే, మీరు ఆశించిన ఆరోగ్య ప్రయోజనాలు మీకు అందవు.

కర్కుమిన్ కొవ్వులో కరుగుతుంది. కాబట్టి పాలలో చిటికెడు నెయ్యి లేదా కొబ్బరి నూనె వేస్తే అది వేగంగా శరీరానికి అందుతుంది. తెల్ల చక్కెర ఆరోగ్యానికి అంత మంచిది కాదు. పసుపు పాలలో సహజమైన తీపి కోసం బెల్లం లేదా తేనె వాడటం మంచిది. ప్యాకెట్ పసుపు కంటే పసుపు కొమ్ములను దంచి వాడితే దాని ఫలితం అద్భుతంగా ఉంటుంది. రాత్రి పూట పసుపు పాలు తాగడం వల్ల ఒత్తిడి తగ్గి గాఢ నిద్ర పడుతుంది. కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులను తగ్గించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసి చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. పసుపు పాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. పసుపు పాలు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ.. అతిగా తాగడం వల్ల వేడి చేసే అవకాశం ఉంటుంది. అలాగే గర్భిణీలు, కిడ్నీలో రాళ్లు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.

# ప్రయాణాల్లోనూ తాజాగా మెరిసిపోండి..


**మీ కోసమే ఈ సింపుల్ స్కిన్ కేర్ టిప్స్**



ప్రయాణం అంటే కేవలం కొత్త చోట్లను చూడడం, ఫోటోలు తీయడం మాత్రమే కాదు. అయితే, సాధారణంగా మన చర్మం ప్రయాణ సమయంలో అనేక సమస్యలకు గురవుతుంది. దుమ్ము-ధూళి, ఎండ, చల్లటి గాలి, వాతావరణ మార్పులు, చెమట.. వీటి ప్రభావం మన చర్మంపై ఉంటుంది. దీంతో మొటిమలు, దద్దుర్లు, పొడిబారడం, చర్మం నిర్జీవంగా మారడం లాంటి సమస్యలు ఎదుర్కొవాల్సి ఉంటుంద. కానీ, కొన్ని సింపుల్ చిట్కాలతో మీరు ఎక్కడికి వెళ్లినా, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్‌గా, సౌందర్యవంతంగా ఉంచవచ్చు.

**1. ముఖాన్ని శుభ్రంగా ఉంచడం**

ప్రయాణంలో ముఖంపై ధూళి, ఇసుక వలన రాత్రికి గుడ్‌నైట్ రిట్యూయల్ మిస్ అవ్వడం సహజం. కానీ దీన్ని మినహాయిస్తే మొటిమలు, దద్దుర్ల సమస్యలు ఎదురవుతాయి. తేలికపాటి ఫేస్ వాష్ ఉపయోగించడం ఉత్తమం. లేదంటే నీరు లేకుండా ఉపయోగించగల క్లెన్సింగ్ వాటర్ కూడా చాలా సౌకర్యవంతం, ముఖ్యంగా రైలు, విమానం ప్రయాణంలో ఇది ఉపయోగించవచ్చు. రోజుకు కనీసం రెండు సార్లు ముఖాన్ని శుభ్రం చేసుకోవడం చర్మానికి తక్షణం మెరుగుదల అందిస్తుంది.



**2. మాయిశ్చరైజ్ చేయడం – చర్మాన్ని హైడ్రేట్ చేయండి**

ఎండ, విమానాల్లోని ఏసీ, పర్వతాల చల్లటి గాలి చర్మాన్ని త్వరగా పొడిగా, గరుకుగా చేస్తాయి. కాబట్టి.. తేలికపాటి కానీ గుణవంతమైన మాయిశ్చరైజర్ ప్రతి చోటా తీసుకోవడం అవసరం. ఎక్కువగా ప్రయాణించే ముందు ఉదయం, రాత్రి మాయిశ్చరైజర్ ఉపయోగించడం వల్ల చర్మం మృధువుగా ఉంటుంది.

**3. సన్‌స్క్రీన్ – ఎండ నుంచి రక్షణ**

చాలా మంది వ్యక్తులు "సూర్యరశ్మి కేవలం బీచ్‌కి మాత్రమే" అనుకుంటారు. నిజంగా, ఎక్కడ ఉన్నా సూర్యుడు చర్మానికి దెబ్బతీస్తాడు. బయటకు వెళ్లే కనీసం 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్ అప్లై చేయండి. అవసరమైతే, రోజుకు 3 సార్లు సన్‌స్క్రీన్ రీఅప్లై చేయండి. దీంతో మీ చర్మం పొడి బారగుండా, దెబ్బతినకుండా ఉంటుంది.

**4. ఫేస్ మిస్ట్ – తక్షణ తాజాదనం**

దూర ప్రయాణాలలో అలసట, ఎండ, పొడి గాలి వల్ల చర్మం ఒడిసిపోతుంది. ఫేస్ మిస్ట్ చర్మానికి తక్షణ సొగసైన హైడ్రేషన్ ఇస్తుంది. వేసవిలో, మీ బ్యాగులో ఎల్లప్పుడూ ఇది ఉంచడం మంచిది.

**5. లిప్ బామ్, ఫేస్ వైప్స్**

చాలామంది ప్రయాణంలో పెదవులు పగిలిపోవడం సమస్యగా ఎదుర్కుంటారు. హైడ్రేటింగ్ లిప్ బామ్ ప్రతి వాకేషన్‌లో తప్పనిసరి. మృదువైన ఫేస్ వైప్స్ కూడా ముఖం శుభ్రంగా ఉంచడానికి, వెంటనే ధూళిని తొలగించడానికి ఉపయోగపడతాయి. అందమైన గమస్థానాలకు ప్రయాణం ఆహ్లాదకరమే అయినప్పటికీ, చర్మం మీద ఎల్లప్పుడూ ప్రభావం చూపుతుంది. క్రమమైన కేర్ రూటీన్, తేలికపాటి ఉత్పత్తులు, హైడ్రేషన్ అలవాట్లు పాటిస్తే, మీరు ఎక్కడ ఉన్నా తాజాగా, మృదువుగా, ఆరోగ్యంగా ఉన్న చర్మం పొందవచ్చు.

# బుల్ బుల్లెట్ పరుగు..

## మదుపర్ల సంపద 12 లక్షల కోట్లు పైకి..

నినాదం మార్కెట్

**ముంబయి: చాలా రోజుల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఎన్నాళ్లగానో వేచి చూస్తున్న అమెరికాతో ట్రేడ్ డీల్‌పై స్పష్టత రావడంతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు బుల్లెట్‌లా బుల్ రన్ కొనసాగింది. ఫలితంగా సెన్సెక్స్ 2 వేల పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,700 ఎగువకు చేరింది. అన్ని రంగాల స్టాక్స్ లాభపడ్డాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల**




**మొత్తం విలువ రూ.12 లక్షల కోట్లు పెరిగి రూ.467.35 లక్షల కోట్లకు చేరింది.**

భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం రాత్రి ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికా దిగుమతులపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం సుంకాలు 18 శాతానికి దిగి రానున్నాయి. ఈ ప్రకటన స్టాక్ మార్కెట్ సూచీలకు కొత్త బూస్ట్ ఇచ్చింది.

బుల్ పరుగు ఇలా: ట్రంప్ ప్రకటన నేపథ్యంలో సెన్సెక్స్ ఆరంభంలోనే దాదాపు 3600 పాయింట్ల లాభంతో 85,323.20 వద్ద (క్రితం ముగింపు 81,666.46) ప్రారంభమైంది. ఓ దశలో 4 వేలకు పాయింట్ల లాభంతో 85,871.73 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2072.67 పాయింట్ల లాభంతో 83,739.13 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 26,341.20 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 639.15 పాయింట్ల లాభంతో 25,727.55 వద్ద స్థిరపడింది.

కోలుకున్న రూపాయి: దేశీయ కరెన్సీ రూపాయి కూడా కోలుకుంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ సోమవారం 91.51గా ఉండగా.. ట్రేడ్ డీల్ నేపథ్యంలో ఒక్కరోజులోనే 1.36 శాతం బలపడి 90.26కి చేరింది. రూపాయి విలువ ఈ స్థాయిలో బలపడడం ఇదే తొలిసారి.

ఆ రెండూ మినహా: సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్ (9.12 శాతం), బజాజ్ ఫైనాన్స్ (6.68 శాతం), ఇండిగో (5.51 శాతం), పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ (283.25), సన్‌ఫార్మా (4.54) చొప్పున లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4921 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# మళ్లీ పెరిగిన బంగారం.. వెండి ధరలు

**హైదరాబాద్:** తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## నెలకు రూ.49 వేలతో
# ఇంటికి టెస్లా వై

**దిల్లీ: అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన కార్ల తయారీ సంస్థ టెస్లా (Tesla) దేశీయంగా తన విక్రయాలు పెంచుకునేందుకు కొత్త వ్యూహంతో ముందుకొచ్చింది. ఎక్స్ఛేంజీ ఆఫర్‌తో పాటు, ఈఎంఐ సదుపాయాన్ని ప్రకటించింది. గతేడాది భారత్‌లో లాంచ్ చేసిన మోడల్ వైకి ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడంతో ఈ ఆఫర్లకు తెరతీసింది.**


పెట్రోల్, డీజిల్ కార్ల వినియోగదారులు ఎలక్ట్రిక్ కారుకు మారాలనుకుంటే ఎక్స్ఛేంజ్‌పై రూ.3 లక్షల వరకు ప్రోత్సాహకాలను టెస్లా ఆఫర్ చేస్తోంది. లేదంటే రూ.6 లక్షల డౌన్‌పేమెంట్‌తో నెలకు రూ.49 వేలు ఈఎంఐ చెల్లించడం ద్వారా ప్రీమియం ఎలక్ట్రిక్ కారును సొంతం చేసుకోవచ్చని టెస్లా పేర్కొంది. సాధారణ కార్లతో ఈవీని సొంతం చేసుకోవడం ద్వారా ఫ్యూయల్, నిర్వహణ ఖర్చుల రూపేణా నెలకు రూ.20వేల వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపింది. అప్పుడు వాస్తవంగా చెల్లించేది రూ.29 వేలేనని తెలిపింది.



టెస్లా మోడల్ వై కారు దేశీయంగా రూ.60 లక్షల ధరకు విడుదలైన సంగతి తెలిసిందే. తొలినాళ్లలో ఈ కారు కొనుగోలుకు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచారు. బుకింగ్‌ల వద్దకు వచ్చేసరికి ఆ సంఖ్య వందలకు చేరింది. అందులో రిజిస్ట్రేషన్ చేసుకునేవరకు వెళ్లింది మాత్రం కొందరే. ఫాడా డేటా ప్రకారం.. గతేడాది టెస్లా 225 కార్లను విక్రయించింది. దేశంలో మొత్తం ఈవీ కార్ల విక్రయాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువ. 2024లో దేశంలో 99,875 ఈవీ కార్లు అమ్ముడుకాగా.. 2025లో 77 శాతం వృద్ధితో 1,76,817 యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. అధిక ధర వల్ల మోడల్ వై లగ్జరీ సెగ్మెంట్‌లోకి వెళ్లిపోయింది. ఆ ధరలో బీఎండబ్ల్యూ, బీవైడీ వంటి కార్లు మెరుగైన ఫీచర్లతో లభిస్తుండటం.. మోడల్ వై కస్టమర్లను ఆకట్టుకోవడంలో విఫలమైంది. ఈ నేపథ్యంలో ఆఫర్లను ప్రకటించడం గమనార్హం.

## ఉడికించిన గుడ్డు.. ఆమ్లెట్..
# ఏది మంచిది..?
## బరువు పెరగొద్దంటే మాత్రం..





గుడ్డు మంచిదే కానీ.. దీని విషయంలో ఓ సందేహం కూడా దాగుంది.. ఉడికించిన గుడ్డు లేదా ఆమ్లెట్ తినడం.. ఇందులో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది..? అనే దానిపై ప్రజలు తరచుగా గందరగోళానికి గురవుతుంటారు. అయితే.. బరువు తగ్గడానికి, బరువు పెరగడానికి గుడ్లు ఎలా తినాలి..? డైటీషియన్లు ఏం చెబుతున్నారు.. ఉడికించిన గుడ్డు లేదా ఆమ్లెట్ మంచిదా..? అనే వివరాలను తెలుసుకుందాం..

**బరువు తగ్గడానికి ఏది మంచిది?**

మీరు బరువు తగ్గాలని చూస్తున్నట్లయితే.. ఉడికించిన గుడ్లు ఉత్తమ ఎంపికగా పరిగణించబడతాయి. ఉడికించిన గుడ్లలో నూనె లేదా కొవ్వు ఉండవు.. కాబట్టి వాటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. వాటిలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది.. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది.. ఇది తరచుగా ఆకలి బాధలను నివారిస్తుంది. ప్రతిరోజూ అల్పాహారంగా ఒకటి నుండి రెండు ఉడికించిన గుడ్లు తినడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. ఇది కొవ్వును కాల్చేస్తుంది. అందువల్ల, ఉడికించిన గుడ్లు తినడం ముఖ్యంగా ఆహారంలో ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

**బరువు పెరగడానికి ఏది సరైనది?**

మరోవైపు, మీరు బరువు పెరగాలని చూస్తున్నట్లయితే, ఆమ్లెట్ మంచి ఎంపిక కావచ్చు. నూనె, వెన్న, ఉల్లిపాయలు, టమోటాలు.. కొన్నిసార్లు జున్ను కూడా దీని తయారీలో ఉపయోగించవచ్చు. ఇది దాని క్యాలరీ కంటెంట్‌ను పెంచుతుంది.. ఇలా బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. అందువల్ల, వ్యాయామం చేసే వ్యక్తులు, ఆమ్లెట్‌లు తినడం వల్ల వారికి ఎక్కువ శక్తి లభిస్తుంది.. ఇది కండరాలను నిర్మించడంలో సహాయపడుతుంది. ఆమ్లెట్‌లను సరైన మొత్తంలో తినడం వల్ల మీరు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగవచ్చు.

**ఉరుకులు పరుగుల ప్రస్తుత కాలంలో చాలామంది పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి ఎక్కువగా తెలుసుకుంటున్నారు..**




**అంతేకాకుండా అవగాహనను పెంచుకుంటున్నారు. తత్ఫలితంగా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అనుసరించాలని కోరుకుంటారు. ముఖ్యంగా ఫిట్‌నెస్ ఔత్సాహికులు, జిమ్‌కు వెళ్లేవారు.. తమ ప్రోటీన్ తీసుకోవడం గురించి ప్రత్యేకంగా ఆందోళన చెందుతారు.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రోటీన్ ను భర్తీ చేయడానికి గుడ్లను వారి ఆహారంలో చేర్చుకుంటారు. గుడ్డులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది..**

**ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం?..**

ఉడికించిన గుడ్డు, ఆమ్లెట్.. రెండూ మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు వాటిని సరైన పద్ధతిలో, సరైన పరిమాణంలో తినాలి. తక్కువ నూనెతో తయారుచేసిన ఆమ్లెట్ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉడికించిన గుడ్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.

అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. గుడ్డు తినే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.



## చట్టాలను పాటించకపోతే..

# దేశం నుంచి వెళ్లిపోండి

## మెటాపై సుప్రీం ఆగ్రహం




దిల్లీ: ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు.

### ఏమిటీ ప్రైవసీ పాలసీ?

వాట్సప్ తన యూజర్లకు ప్రైవసీ పాలసీకి సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చింది. తమ యూజర్ల భద్రతకు, ప్రైవసీకి, సమాచార గోప్యత పాటించడమే లక్ష్యమని చెప్పింది. కొంతమంది యూజర్ల డేటాను ఫేస్‌బుక్‌తో వాట్సప్ పంచుకుంటోందని ఆందోళనలు రేగడంతో అప్పట్లో వాట్సప్ వాటిని కొట్టిపడేసింది. అయితే ఆ తరువాత కొందరి యూజర్ల ఎక్స్‌పీరియన్స్‌ను ఫేస్‌బుక్‌తో పంచుకోవడం జరిగిందని వాట్సప్ అంగీకరించింది. అంతేకాకుండా యూజర్ల ప్రైవసీకి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టంచేసింది. ఎక్కువగా బిజినెస్ యూజర్ల కోసమే కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చినట్లు వెల్లడించింది. వ్యక్తిగతంగా చేసుకునే మెసేజ్‌లు, కాల్స్‌కు సంబంధించిన వివరాలను ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ సాంకేతికతను వినియోగించడం వల్ల వాటిని వాట్సప్ చూడలేదని తెలిపింది.

## విమర్శలు ఎదురైనా..

# మా సహనమే గెలిపించింది

## ప్రధాని మోదీ



ఢిల్లీ : అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు.

## తిరుమల లడ్డూ తయారీలో

# జంతు కొవ్వు లేదని సిబిఐ పేర్కొనలేదు

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సూర్యచంద్ర




నర్సీపట్నం (ప్రతినిధి): తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డూ తయారీలో జంతు కొవ్వు ఉపయోగించలేదని సీబీఐ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని రామారావుపేటలో ఉన్న జనసేన నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులు పరమ పవిత్రంగా స్వీకరించే తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందన్నది నూటికి నూరు శాతం వాస్తవమని అన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలకు సరఫరా అయిన 60 లక్షల కిలోల ఆవు నెయ్యి మొత్తం కల్తీ అయిందని, రసాయనాలతో తయారు చేసిన ద్రవాన్ని నెయ్యిగా చూపించి దాని ద్వారా సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని ఆరోపించారు. ఈ అంశాలన్నింటినీ సీబీఐ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని, అయితే జంతు కొవ్వు లేదని మాత్రం నివేదికలో ఎక్కడా చెప్పలేదని సూర్యచంద్ర తెలిపారు. ఈ విషయంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. లడ్డూ అంశంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో జైలు తప్పదని గ్రహించిన వైఎస్ జగన్ రెడ్డి డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా బీసీలు, కాపులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక వైసీపీ నేతలు అలజడులు సఅప్టిస్తున్నారని మండిపడ్డారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతఅత్వంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2026-27 బడ్జెట్ దేశ భవిష్యత్‌కు మేలు చేసే విధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని బడ్జెట్ కేటాయింపులు చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ డీల్‌పై ట్రంప్ ప్రకటన వేళ..

# మోదీకి ఎన్డీఏ ఎంపీల సన్మానం



ఢిల్లీ : ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ ప్రారంభమైంది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు పార్లమెంటరీ పార్టీ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష, అధికార పక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో ఇకపై పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన ప్రశ్నలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

# ఆడకపోతే పోయేదేం లేదు..

## మీకు జరిగేది మాత్రం బ్యాండ్ బరాతే

**టీ20 వరల్డ్ కప్‌ను ఇప్పటికే బంగ్లా బాయ్ కాట్ చేసింది. కారణం భారత్‌పై కోపం. ఇప్పుడు పాకిస్తాన్ వంతు వచ్చింది. భారత్‌తో మ్యాచ్ బాయ్ కాట్ అంటూ పిలుపునిచ్చింది. ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరిగే గ్రూప్ మ్యాచ్‌ను ఆడబోమంటూ పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల భారత్‌తో తెగిపోయిన సంబంధాలు.. పలు సందర్భాల్లో భారత క్రికెటర్లు హ్యాండ్ షేక్ చేయకపోవడంతోపాటు.. ముఖ్యంగా భారత్‌తో మ్యాచ్‌కు భద్రతపై అనుమానాలున్నాయన్న చీప్ రీజన్‌తో బాయ్‌కాట్ చేస్తున్నామంటూ వారి ప్రభుత్వం ప్రకటించింది.**



పాకిస్తాన్ నిర్ణయంపై ఐసీసీ అసహనం వ్యక్తం చేసింది. గ్రూప్ స్టేజ్‌లో కీలకమైన మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయడాన్ని తప్పుబడుతూనే.. ఈ చర్య ప్రపంచ క్రీడా నియమాలకు విరుద్ధమని ప్రకటించింది. ఇక భారత వెటరన్ క్రికెటర్లైతే పాకిస్తాన్‌పై మండిపడుతున్నారు. గ్రూప్ మ్యాచ్ కాబట్టి బాయ్‌కాట్ అంటున్నారు.. అదే సెమీఫైనల్లో.. ఫైనల్లో అయ్యుంటే బాయ్‌కాట్ చేసేవారా అంటూ మండిపడుతున్నారు. బాయ్ కాట్ చేయడం వల్ల పాకిస్తాన్‌కు వచ్చేది శూన్యమని.. నష్టం అపారమంటున్నారు ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా. అంతేకాదు భారత్‌తో తలపడాలంటే పాకిస్తాన్ భయపడుతోందన్నారు. ఇంతకన్నా మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే లాజిక్ ఏంటో తెలియడంలేదని విమర్శించారు.

భారత మాజీక్రికెటర్ సునీల్ గావస్కర్ పాకిస్తాన్‌పై సెటైర్లు వేశారు. గతంలో వారి క్రికెటర్లు రిటైర్మెంట్ ఇచ్చి వెనక్కి తీసుకున్నట్లే.. ఇప్పుడు పాక్ ప్రభుత్వం కూడా యూటర్న్ తీసుకుంటుందన్నారు. పాకిస్తాన్‌కు ఇది అలవాటేగా అంటున్నారు. అయితే ఈ మ్యాచ్ బాయ్ కాట్ వల్ల తీవ్రమైన నష్టమే జరగనుంది. భారత్ పాక్ మ్యాచ్ విలువ రూ.2200 కోట్లు. ఈ టోర్నీలో కనీసం భారత్,పాక్ రెండు మ్యాచ్‌లు ఆడేందుకు స్కోప్ ఉంది. దీంతో దాదాపు 4500 కోట్ల రూపాయల వరకు రెవెన్యూ జెనరేట్ కానుంది. పది సెకన్ల యాడ్ విలువ రూ.40 లక్షలు. అంటే మ్యాచ్ మొత్తానికి ఎంత లాభం ఉంటుందో అంచనా వేసుకోండి. ఈ మ్యాచ్‌కు బ్రాడ్‌కాస్టర్స్ రెవెన్యూ 250 నుంచి 350 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఇది భారత్ వైపు ఉండే రెవెన్యూ. అటు పాకిస్తాన్ వైపు కూడా ఈ మ్యాచ్ బాయ్‌కాట్ వల్ల కోల్పోయే రెవెన్యూ భారీగానే ఉంది. ఇక రెండు దేశాల జట్లు దాదాపు రూ.200 కోట్ల చొప్పున నష్టపోనున్నాయి. ఆర్థికంగా బలంగా ఉన్న బీసీసీఐపై దీని ఇంపాక్ట్ ఎక్కువగా ఉండదు.

పీసీబీకి మాత్రం చాలా నష్టం వాటిల్లుతుంది. ఏ జట్టు అయినా ఒక మ్యాచ్‌ను స్వచ్ఛందంగా బహిష్కరిస్తే దానికి బీమా రక్షణ ఉండదు. దీంతో పీసీబీ పెనాల్టీలు, ప్రసారకర్తల నుంచి చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అటు ఐసీసీ కూడా భారీగా ఫైన్లు విధించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్ క్రికెట్‌కైతే చాలా నష్టమే జరగబోతోంది. ఈ నష్టాన్ని పూడ్చుకోవాలంటే రెండు మూడేళ్లు వరుసగా క్రికెట్ ఆడినా అంత రెవెన్యూ వచ్చే అవకాశాలు లేవు. ఇప్పటికే ద్వైపాక్షిక సిరీస్‌లు లేకపోవడం వల్ల ఎంతో నష్టం వస్తోంది.. ఇప్పుడు వరల్డ్ కప్ మ్యాచ్‌లు కూడా లేకపోతే వారి పరిస్థితి ఏంటో మరి? ఆడి ఓడిపోయి పరువు పోగొట్టుకోవడం కన్నా.. ఆడకపోవడమే బెటర్ అనుకుంటున్నారా?

# హెచ్‌సీఏ కొత్త అధ్యక్షుడిగా అమర్‌నాథ్..

## అంబుడ్స్‌మన్ కీలక ఆదేశాలు..

**హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 2023 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదుపై విచారణ చేపట్టిన అంబుడ్స్‌మన్ జస్టిస్ సురేష్ కుమార్ కైత్, ప్రస్తుత అధ్యక్షుడు జగన్ మోహన్ రావును పదవి నుంచి తొలగిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ఆయన స్థానంలో గెలాక్సీ క్రికెట్ క్లబ్‌కు చెందిన అమర్‌నాథ్‌ను కొత్త అధ్యక్షుడిగా ప్రకటించారు.**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలాక్సీ క్రికెట్ క్లబ్ ప్రతినిధి, మాజీ సెంట్రల్ ఎక్సైజ్ అధికా, హెచ్‌సీఏ సీనియర్ సభ్యుడు మిస్టర్ అమర్‌నాథ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 2023లో జరిగిన హెచ్‌సీఏ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఫోర్జరీ పత్రాలతో జగన్ మోహన్ రావు పోటీ చేశారని అమర్‌నాథ్ దాఖలు చేసిన ఫిర్యాదుపై అంబుడ్స్‌మన్ జస్టిస్ సురేష్ కుమార్ కైత్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

### వివాదం నేపథ్యం..

అక్టోబర్ 20, 2023న జరిగిన ఎన్నికల్లో అమర్‌నాథ్ కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో (62-63) జగన్ మోహన్ రావు చేతిలో ఓడిపోయారు. అయితే, జగన్ మోహన్ రావు 'శ్రీ చక్ర క్లబ్' పేరుతో సమర్పించిన పత్రాలు నకిలీవని అమర్‌నాథ్ ఫిర్యాదు చేశారు. గౌలీపురా సిసి పేరును శ్రీ చక్ర సిసిగా మార్చడం చట్టవిరుద్ధమని 2018లోనే అప్పటి అంబుడ్స్‌మన్ జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి తీర్పునిచ్చారని, కాబట్టి ఆ క్లబ్ ఉనికిలో లేదని అమర్‌నాథ్ పేర్కొన్నారు.

### అంబుడ్స్‌మన్ తీర్పులో ముఖ్యాంశాలు..

పదవి నుంచి తొలగింపు: జగన్ మోహన్ రావుపై తీవ్రమైన ఆరోపణలు ఉండటం, ఇప్పటికే హెచ్‌సీఏ ఆయనను సస్పెండ్ చేయడం వంటి కారణాల దృష్ట్యా ఆయన అధ్యక్ష పదవిలో కొనసాగడానికి అనర్హుడని అంబుడ్స్‌మన్ స్పష్టం చేశారు.

**కొత్త అధ్యక్షుడి ప్రకటన:** సంస్థ కార్యకలాపాలు ఆగిపోకూడదనే ఉద్దేశంతో, రన్నరప్‌గా నిలిచి 62 ఓట్లు సాధించిన అమర్‌నాథ్‌ను అధ్యక్షుడిగా ప్రకటిస్తున్నట్లు జస్టిస్ కైత్ తెలిపారు.

**గడువు:** అమర్‌నాథ్ వారం రోజుల్లోగా బాధ్యతలు స్వీకరించాలని, మిగిలిన తొమ్మిది నెలల కాలానికి ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతారని ఆదేశించారు.

**అమర్‌నాథ్ స్పందన:** ఈ తీర్పుపై స్పందించిన అమర్‌నాథ్, ఇది న్యాయానికి దక్కిన విజయమని కొనియాడారు.

"హెచ్‌సీఏ గత వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, తెలంగాణ జిల్లాల్లో అట్టడుగు స్థాయి నుంచి క్రికెట్‌ను అభివృద్ధి చేయడానికి నేను నిరంతరం కృషి చేస్తాను. క్లబ్ సెక్రటరీలకు గౌరవం ఇస్తూ, మహిళా, పురుష క్రికెటర్లకు మెరుగైన వసతులు కల్పిస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు.

# మొత్తం టోర్నీ కాదు.. కేవలం భారత్ మ్యాచ్‌కే బహిష్కరణ ఎందుకు?

## పాక్ ప్లాన్ వెనుక అసలు రహస్యం ఇదే!

**టీ20 ప్రపంచకప్ 2026 సమరానికి ముందు పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన పాక్, మిగతా జట్లతో మాత్రం ఆడతామని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ చర్య తీసుకున్నామని చెబుతున్నప్పటికీ, ఇందులో స్పష్టమైన ద్వంద్వ ప్రమాణాలు కనిపిస్తున్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.**




బంగ్లాదేశ్ ఆడే మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చడానికి ఐసీసీ నిరాకరించడాన్ని పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి టోర్నీలకు 'హైబ్రిడ్ మోడల్'ను అనుసరించిన ఐసీసీ, ఇప్పుడు పక్షపాత నిర్ణయాలు తీసుకుంటోందని పాక్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే "న్యాయం, సమానత్వం" కోసం భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ఒక నిరసన చర్యగా ప్రకటించింది.

ఆదాయం కోసం ఒక దారి.. నిరసన కోసం మరో దారి: పాకిస్థాన్ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజంగా ఐసీసీ పక్షపాతంగా వ్యవహరిస్తుంటే, పాక్ మొత్తం టోర్నీ నుంచే తప్పుకోవాలి. కానీ, కేవలం భారత్ మ్యాచ్‌ను మాత్రమే బహిష్కరించి మిగతా మ్యాచ్‌లు ఆడటం ద్వారా ఐసీసీ నుంచి వచ్చే భారీ ఆదాయాన్ని పీసీబీ వదులుకోవడం లేదు. ఐసీసీని విమర్శిస్తూనే, దాని వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను పొందడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### రాజకీయ లబ్ధి కోసమేనా..?

భారత్-పాక్ మ్యాచ్‌కు ఉండే ప్రపంచవ్యాప్త క్రేజ్, ఆదాయం దృష్ట్యా పాక్ గతంలో ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా బంగ్లాదేశ్‌కు మద్దతు పేరుతో కేవలం ఈ ఒక్క మ్యాచ్‌ను అడ్డుకోవడం వెనుక రాజకీయ లబ్ధి పొందే ఎత్తుగడ కనిపిస్తోంది. టోర్నీ నుంచి పూర్తిగా తప్పుకుంటే ఐసీసీ కఠిన ఆంక్షలు విధిస్తుందని, అందుకే ఇలా కేవలం ఒక మ్యాచ్‌ను బహిష్కరించి తప్పించుకోవాలని పాక్ భావిస్తోంది.

### ఐసీసీ ఆందోళన..

పాక్ నిర్ణయంపై ఐసీసీ తాజాగా స్పందించింది. జట్లు తమకు నచ్చిన ప్రత్యర్థులను ఎంచుకుని బహిష్కరిస్తే వరల్డ్ కప్ విశ్వసనీయత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేసింది. రాజకీయ కారణాలతో ఇలాంటి ఎంపిక చేసిన బహిష్కరణలు అంతర్జాతీయ క్రీడలకు ప్రమాదకరమని హెచ్చరించింది. ఈ వ్యవహారాన్ని బీసీసీఐపై కాకుండా ఐసీసీపై నిరసనగా చిత్రించడం ద్వారా పాక్ నైతిక ఆధిక్యత సాధించే ప్రయత్నం చేస్తోంది.

పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయం ఒక పోరాటంలా కాకుండా 'నాటకీయ ప్రదర్శన'లా మారిందని క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఐసీసీ కోరినట్లుగా పాక్ పునరాలోచన చేస్తుందా లేక తన మొండి వైఖరితో టోర్నీని సంక్షోభంలోకి నెడుతుందో చూడాలి.

# మరో వివాదంలో పాకిస్తాన్..

## టీ20 ప్రపంచ కప్ జెర్సీపై ISI లోగో.. ఎందుకో తెలుసా?

**పాకిస్తాన్ క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్ కోసం తన జెర్సీని ఆవిష్కరించింది. ఆసక్తికరంగా, ఈ జెర్సీలో పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ లోగోపై కూడా కనిపించే జంతువు ఫొటో ఉండడం వివాదానికి తెర లేపింది.**







టీ20 ప్రపంచ కప్ కు ముందే పాకిస్తాన్ క్రికెట్ బోర్డు వివాదంలో చిక్కుకుంది. భారత్ తో జరిగే టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ ఆడటానికి పీసీబీ నిరాకరించి ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్.. మరో వివాదానికి తెర లేపింది. ఈ వివాదం నడుమ, పాకిస్తాన్ క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్ జెర్సీని విడుదల చేసింది. ఇది కూడా వివాదాస్పదంగా మారింది. పాకిస్తాన్ జెర్సీలో మార్ఖోర్ అనే జంతువు ఫొటో ఉంది. మార్ఖోర్ పాకిస్తాన్ జాతీయ జంతువు, దాని ఫొటో జెర్సీపై కనిపించేలా ప్రింట్ చేసింది. ఆసక్తికరంగా, పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ కూడా ఈ ఫొటోను ఉపయోగిస్తుంది.

### పాకిస్తాన్ జెర్సీ ఆవిష్కరణ..

పాకిస్తాన్ టీ20 ప్రపంచ కప్ జెర్సీ ఆకుపచ్చ రంగులో ఉంటుంది. కానీ మధ్యలో నల్లటి గుర్తులు కూడా ఉంటాయి. అభిమానులు దీనిని ట్రోల్ చేస్తున్నారు. ఈ జెర్సీలో మార్ఖోర్ గ్రాఫిక్స్ కూడా ఉన్నాయి. ఇలా పాకిస్తాన్ జెర్సీ తొలిసారి ప్రింట్ చేయడం గమనార్హం. మార్ఖోర్ అనేది అడవి మేక జాతి, ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇది హిమాలయాలు, కారకోరంలోని ఎత్తైన పర్వత ప్రాంతాలలో కనిపిస్తుంది. ఇది పాకిస్తాన్ జాతీయ జంతువు. జమ్మూ, కాశ్మీర్, ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా కనిపిస్తుంది.

### పాకిస్తాన్ వివాదాస్పద నిర్ణయం..

పాకిస్తాన్ జట్టు శ్రీలంకకు చేరుకుంది. అక్కడ తమ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను ఆడనుంది. అయితే, పాకిస్తాన్ భారత్‌తో లీగ్ మ్యాచ్ ఆడటానికి నిరాకరించడం క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. పాకిస్తాన్ ఈ చర్య వల్ల ఐసీసీకి లక్షలాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. అందుకే ఐసీసీ పాకిస్తాన్‌కు హెచ్చరికలు జారీ చేసింది. పాకిస్తాన్ భారత్‌తో జరిగే లీగ్ మ్యాచ్‌ను బహిష్కరిస్తే, అది కఠినమైన శిక్షను ఎదుర్కోవలసి ఉంటుంది.

# భారత జట్టుతో మ్యాచ్ ఆడేందుకు ఓకే.. కానీ, ఓ కండీషన్..: పాకిస్తాన్

**పాకిస్తాన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో ఆడటానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. తాజాగా పాకిస్తాన్ బోర్డు మ్యాచ్ ఆడటానికి ఒక షరతు పెట్టిందని పాకిస్తాన్ మీడియా నివేదికలు వెల్లడిస్తున్నాయి.**

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు బెదిరింపులు ముగిసే సూచనలు కనిపించడం లేదు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో ఆడటానికి పాకిస్తాన్ మొదట నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ కోసం షరతులు విధించిందని నివేదికలు సూచిస్తున్నాయి. పాకిస్తాన్ మీడియా నివేదికల ప్రకారం టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌ను తిరిగి చేర్చుకుంటేనే పాకిస్తాన్ జట్టు భారత్‌తో ఆడుతుంది. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఫిబ్రవరి 15న జరగాల్సి ఉంది. కానీ పీసీబీ ఆ మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించుకుంది.

### ఐసీసీ నుంచి బంగ్లాదేశ్ బహిష్కరణ..

బంగ్లాదేశ్ జట్టు తన అన్ని మ్యాచ్‌లను భారతదేశం నుంచి శ్రీలంకకు మార్చాలని అకస్మాత్తుగా డిమాండ్ చేయడంతో ఐసీసీ ఆ జట్టును టీ20 ప్రపంచ కప్ నుంచి మినహాయించింది. ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి తొలగించినందున బీసీబీ ఈ ఆకస్మిక డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్ డిమాండ్‌ను ఐసీసీ అంగీకరించలేదు. ఈ అంశంపై ఓటింగ్ జరిగినప్పుడు, బీసీబీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. అయినప్పటికీ, బీసీబీ తన డిమాండ్‌పై దృఢంగా ఉండిపోయింది. చివరికి ఐసీసీ దాన్ని మినహాయించి స్కాట్లాండ్‌కు అవకాశం ఇచ్చింది.



భారత్‌తో మ్యాచ్ ఆడతాం.. కానీ,

### పాకిస్తాన్ రాజకీయాలు..

బంగ్లాదేశ్ జట్టు ఓటమి తర్వాత, పాకిస్తాన్ ఈ అంశాన్ని రాజకీయం చేయడం ప్రారంభించింది. ఈ విషయాన్ని పీసీబీ తన ప్రభుత్వంతో చర్చించి, చివరికి పాకిస్తాన్ టీ20 ప్రపంచ కప్‌లో ఆడాలని, కానీ భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరించాలని నిర్ణయించింది. పాకిస్తాన్ చర్య తర్వాత, ఐసీసీ ఆర్థికంగా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించింది. పాకిస్తాన్‌కు ఈ విషయం తెలుసు. పీసీబీ త్వరలో ఈ అంశంపై యూ-టర్న్ తీసుకోవచ్చని భావిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrialp Estate,Gandhi Nagar, near Balanagar
Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S),
Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787